TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 222 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, జులై 13, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-







# రోడ్లకు మహర్దశ

## త్వరలో రోడ్ల రిపేర్లకు ఆదేశాలు

## అధికారులతో సమీక్షించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, జులై12(పీపుల్స్ మోటివేషన్) :** రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ ప్రారంభించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రహదారులు భవనాల శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం సమిక్ష నిర్వహించారు. రోడ్ల నిర్మాణం, పరిస్థితిపై ఆరా తీశారు. జగన్ ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని, గత ప్రభుత్వ తీరుతో ఇప్పుడెవరూ ముందుకురావడం లేదని అధికారులు వివరించారు. గుంతలు పూడ్చేందుకు తక్షణం రూ.300 కోట్లు అవసరమని అధికారులు తెలిపారు. అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేలా పనులు మొదలు కావాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో 4,151 కి.మీ మేర రోడ్లపై గుంతల సమస్య ఉందన్నారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కి.మీ మేర ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



# 16న కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం భేటీ

**ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ**


**లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్**

**విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం**

**వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు**

**హైదరాబాద్,జులై12(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఖరారయ్యింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండింగ్, అమలు ప్రస్తుత పరిస్తితిపై చర్చించనున్నారు. దీంతో పాటు ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వస్తున్న



అభ్యంతరాలు.. వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎపిడమిక్ సెల్ ల పనితీరు... సర్కారు దవాఖానాల్లో వైద్య సేవల తీరు.. మందుల అందుబాటు తదితర అంశాలపై సీఎం చర్చిస్తారని తెలుస్తోంది. వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కారు ఆరోగ్య శ్రీ పథకం కింద గత ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 5లక్షల సాయాన్ని 10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. ఆరోగ్య శ్రీ సేవలపైనా సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పై ఎస్పీలతో సీఎం చర్చించనున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీయనున్నారు. ముఖ్యంగా డ్రగ్స్ కంట్రోల్ పై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే.. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రం నుంచి డ్రగ్స్ మహమ్మారిని తరిమేందుకు ఏం చేయాలనే అంశాన్ని ఎస్పీలతో చర్చించే అవకాశం ఉంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ స్టైల్ ను మార్చి లూఠీ చేస్తున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం ఉంది. ఏది ఏమైనా బదిలీలు, పదోన్నతుల తర్వాత.. బడ్జెట్ సమావేశాలకు ముందస్తుగా జరుగుతున్న ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

# తీర ప్రాంతంలో సముద్ర కోత నివారణ

**ఎన్‌సీసీఆర్, కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ అథారిటీ మధ్య ఒప్పందం**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**




2

# అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నా

**చంద్రబాబు నాకు రాజకీయ గురువు**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

**తిరుమల,జులై12(పీపుల్స్ మోటివేషన్):**

సీఎం రేవంత్ రెడ్డి మరో పదేండ్లు అధికారంలో ఉంటారని బీఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి యువకుడు, తెలివైన వారని ప్రశంసలు కురిపించారు. రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నానని ఆయన చెప్పారు. ఎవరెవరు పార్టీ మారుతారనే దానిపై స్పష్టత లేదని, తాను మాత్రం ఒంటరిగానే చేరుతున్నానని పేర్కొనారు. రూలింగ్ పార్టీలో ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ నాయకత్వంలో కొంత అభివృద్ధి చేసుకున్నా మన్నారు. ఎవరిపై బురద జల్లేది లేదన్నారు. భయభ్రాంతులకు గురి చేసి పార్టీలో చేర్చుకుంటున్నారన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. బెదిరించడానికి తామేమి చిన్నపిల్లలం కాదన్నారు. మాపై ఎవరి ఒత్తిడి లేదని, ఇష్ట ప్రకారమే కాంగ్రెస్‌లోకి వెళుతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి స్పష్టమైన మెజారిటీ ఉందన్నారు. చంద్రబాబు తన రాజకీయ గురువు అని ఆయన అన్నారు. తన రాజకీయ గురువు చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఆనందంగా ఉంది. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి గురించి చంద్రబాబు నిత్యం పరితపిస్తారని ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గత ఏడాది జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భారాస తరఫున ప్రకాశ్‌గౌడ్ విజయం సాధించారు. కాంగ్రెస్‌లో చేరి అభివృద్ధిని కొనసాగించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఈనెల 23 నుంచి 'పొలం పిలుస్తోంది'

**వారానికి రెండురోజులు కార్యక్రమం**

**ఇక రైతులు భరోసాగా ఉంటారు**

**బాధ్యతలు స్వీకరించిన మంత్రి అచ్చన్నాయుడు**

5



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ప్రధమ పౌరుడికి (సర్పంచ్) మళ్లీ అధికారం

**గత ప్రభుత్వంలో నిధులు లేక పంచాయతీలు డీలా**
**వైసిపి ప్రభుత్వంలో పారిశుధ్యం అభివృద్ధి శూన్యం**
**పంచాయతీలకు ఎన్డీఏ ప్రభుత్వం భరోసా**

**పిఠాపురం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చే నిధులు దారి మళ్లించారు. కనీస నిధులు లేక సర్పంచులు అవమానాలకు గురయ్యారు నియోజకవర్గంలో పూర్తిగా పడకేసిన గ్రామాభివృద్ధి డ్రైనేజీ వ్యవస్థ శుభ్రం చేయాలన్న బ్లీచింగ్ వెయ్యాలన్న నిధులు లేక సర్పంచులు ఆందోళన చెందేవారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వైసిపి రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు మళ్లించే పరిస్థితి ఏర్పడింది. గ్రామపంచాయతీ కి ప్రథమ పౌరుడు గా సర్పంచ్ ఉండేవారు అటువంటి వ్యక్తికి ఏ అధికారం లేకుండా వైసిపి ప్రభుత్వం చేసింది. గ్రామాల్లో కనీస అభివృద్ధికి నిధులు లేవు. మౌలిక సదుపాయాల ఊసే లేదు. గ్రామీణ వ్యవస్థ అత్యంత దారుణంగా తయారైంది. గ్రామ సభలు జరపడం కూడా రాజకీయ ఒత్తిళ్ళతో మాయమైంది. గ్రామ సభలు జరపకపోతే సర్పంచుల అధికారం పోయే అవకాశం ఉన్నప్పటికీ చాలాచోట్ల వాటిని పటిష్టంగా అమలు చేస్తున్న దాఖలాలు లేవు. ఒక గ్రామానికి ఏం కావాలి..? ఎలాంటి అభివృద్ధి జరగాలి..? వచ్చిన నిధులు ఖర్చులపై పూర్తిస్థాయిలో చర్చ జరగాల్సిన గ్రామసభలు సంవత్సరానికి రెండుసార్లు ఎక్కడ సభలో నిర్వహించలేదు. గ్రామాల్లో ఉన్న ఎన్నో సమస్యలను ప్రభుత్వం పక్కన పెట్టేసింది. కేంద్రం నుంచి వస్తున్న నిధులు కేటాయింపులు జరగడం లేదు. అవి పంచాయతీలకు అందడం లేదు. ఇలా అయితే గ్రామ స్వరాజ్యం ఎలా అని సర్పంచులు అన్నప్పటికీ అవి సాధ్యపడలేదు. ఇందులో భాగంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రథమ పౌరుడు యొక్క విధులను నేల రాసింది. ఒక ఆధార్ కార్డు కావాలన్నా రేషన్ కార్డు కావాలన్నా పింఛన్ కావాలన్నా ఒక ఇంటి పట్టా కావాలన్నా అన్ని వాలంటరీ. ఈ వ్యవస్థ వల్ల వైసిపి ప్రభుత్వం పూర్తిగా సమాజంలో ఓటు అడిగే హర్గత కోల్పోయింది. ప్రథమ పౌరుడను గ్రామ ప్రజలు ఎన్నుకుంటారు అటువంటి వ్యక్తికి వైసిపి ప్రభుత్వం విలువలు లేకుండా చేసింది. మనం గత ప్రభుత్వాలు తీసుకుంటే ఒక సర్పంచ్ కి హెూదా ఉండేది సర్పంచ్ అనగానే గ్రామంలో పెద్దమనిషి కుటుంబ కలహాలు వచ్చిన గ్రామాల్లో వివాదాలు వచ్చిన సర్పంచ్ దగ్గరికి వచ్చి వారి యొక్క సమస్యను విన్నపించుకున్నవారు. అటువంటి సర్పంచికి వైసిపి ప్రభుత్వం వారికి అధికారాలు లేకుండా చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను వేరే పనులకు కేటాయించి పల్లెలను నిర్వీరాహం చేసింది. ప్రతి ఒక్కరికి ఒక టైం వస్తుంది అదే విధంగా ఈనాడు రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చింది. ఎన్నికల టైములో పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను పంచాయతీలకు నేరుగా ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈనాడు ప్రభుత్వం ఆ పని నెరవేర్చింది. గాంధీజీ కలలు గన్న గ్రామా స్వరాజ్యం "దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలు అన్న మౌలిక సూత్రాన్ని ఎన్డీఏ ప్రభుత్వం నెరవేరుస్తుందని అందరు ఆశ!! వైసీపీ ప్రభుత్వం పంచాయితీ వ్యవస్థను పూర్తిగా నీరుగార్చింది. వాలంటీర్లు గౌరవ వేతనం రూ.5 వేలు అయితే సర్పంచులకు మాత్రం కేవలం గౌరవ వేతనం కింద రూ.3 వేలు మాత్రమే చెల్లించేవారు. స్థానిక సంస్థలకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వ హయాంలో నిధులు లేక అల్లాడిన స్థానిక సంస్థలకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తొలి సంతకం చేశారు. దీంతో కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీ నిలబెట్టుకున్నట్లయింది. స్దానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధుల్ని గత వైసీపీ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు తరచుగా మళ్లించింది. దీంతో స్థానిక సంస్థలు కనీస అవసరాలు తీర్చుకునేందుకు నిధుల్లేక అల్లాడాయి. దీనిపై సర్పంచ్ లు ఎన్నో పోరాటాలు చేసినా వైసీపీ సర్కార్ మాత్రం వారిని కరుణించలేదు. దీంతో తాము అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు యథావిధిగా విడుదల చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ మేరకు స్థానిక సంస్థలకు రూ.250 కోట్లు విడుదల చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల తొలి సంతకం చేశారు. ఈ విధంగా చూసుకుంటే సర్పంచులకు గత పూర్వ వైభవం వచ్చి ప్రథమ పౌరుడు గా గుర్తింపు ఉంటుందని అందరం ఆశిద్దాం!!!! దానితోటి పాటు గ్రామాలు అభివృద్ధి చెంది పల్లెలు పట్టుకొమ్మలుగా ఏర్పడి కులవృత్తులకు మంచి అవకాశం ఉండే విధంగా ఈ ప్రభుత్వం పని చేయాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు!!!




## తీర ప్రాంతంలో సముద్ర కోత నివారణ

**ఎన్సీసీఆర్, కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ అథారిటీ మధ్య ఒప్పందం**
**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడి**

**అమరావతి, జూలై12(పీపుల్స్ మోటివేషన్) :**




ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో సముద్ర కోత నివారణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిపెట్టారు. తీర ప్రాంతంలో అలల ఉద్ధృతికి భూమి కోతను నివారించేలా నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రిసెర్చ్(ఎన్సీసీఆర్), ఏపీ కోస్టల్ మేనేజ్‌మెంట్ జోన్ అథారిటీ మధ్య ఒప్పందం కుదిరింది. తీర ప్రాంత నిర్వహణపై ఎన్సీసీఆర్ రూపొందించిన ప్రణాళికను డిప్యూటీ సీఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. సముద్రపు కోత ప్రమాదాన్ని నివారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామన్నారు. రాష్ట్రంలోని తీరం వెంట కోత సమస్య ఎక్కడెక్క ఉంది? వాటి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై అధ్యయనం చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్ల కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంత కోత ప్రమాద నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తీర ప్రాంత నిర్వహణపై ఎన్సీసీఆర్ రూపొందించిన ప్రణాళికను విడుదల చేశారు. తీర ప్రాంత నిర్వహణకు ఎన్సీసీఆర్, ఏపీసీజడ్ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం కుదర్చుకున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం... తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సముద్రపు కోత ఆందోళన కలిగిస్తోంది, కోత ప్రమాదాన్ని నివారించేనీదుకు ప్రత్యేక దృష్టిపెడుతున్నామని వివరించారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామని అన్నారు. రాష్ట్రంలోని తీరం వెంబడి కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది, రక్షణ చర్యల గురించి అధ్యయనం చేయాలని ఆదేశాలిచ్చామని అన్నారు. తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికను డిప్యూటీ సీఎం విడుదల చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్.సి.సి.ఆర్.) నిపుణులతో ప్రణాళిక రూపొందించామని వివరించారు. ఈ ప్రణాళిక తీర ప్రాంతంలో తీర ప్రాంతాల కోత, కెరటాల శక్తి తగ్గింపుతోపాటు కోత, కెరటాల తీవ్రత నుంచి వచ్చే ప్రమాదాలను తగ్గించేందుకూ ఉపయోగపడుతుందని చెప్పారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లు లాంటి వాటి కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకోవడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందన్నారు. ఎన్.సీసీఆర్., ఆంధ్ర ప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీలు మధ్య పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ సేద్యానికి అరుదైన గుర్తింపు

**ప్రతిష్ఠాత్మక గుల్బెంకియన్ అవార్డు**

**అమరావతి, జూలై12(పీపుల్స్ మోటివేషన్) :**

అంతర్జాతీయ వేదికగా ఆంధ్రప్రదేశ్ సేద్యానికి అరుదైన గుర్తింపు లభించింది. ఈ ఏడాదికి గానూ ప్రతిష్ఠాత్మక 'గుల్బెంకియన్ అవార్డు ఏపీ సమాఖ్య ప్రకృతి వ్యవసాయానికి వరించింది. ఒక శాస్త్రవేత్త, మరో సంస్థతో కలిసి ఏపీసీఎన్ఎఫ్ ఈ పురస్కారాన్ని దక్కించుకుంది. పోర్చుగల్ లోని లిస్బన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి.విజయ్‌కుమార్, మహిళా రైతు నాగేంద్రమ్మ నెట్టం ఈ పురస్కారాన్ని అందుకున్నారు. భారత సంతతి అమెరికన్ శాస్త్రవేత్త రతన్‌లాల్, ఈజిప్టుకు చెందిన సెకెమ్ స్వచ్ఛందసంస్థకూ అవార్డు లభించింది. ఈ పురస్కారం కింద ఇచ్చే ఒక మిలియన్ యూరోల నగదు బహుమతిని ముగ్గురు విజేతలకు సమానంగా పంచనున్నారు. 117 దేశాల నుంచి వచ్చిన 181 నామినేషన్లతో పోటీపడి ఏపీసీఎన్ఎఫ్ ఈ అవార్డు దక్కించుకుంది. 2016లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీసీఎన్ఎఫ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. దీనికింద సన్నకారు రైతులు రసాయన ఆధారిత వ్యవసాయం నుంచి సహజ పద్ధతుల్లో సేద్యం చేసేలా రైతు సాధికార సంస్థ (ఖా) కృషి చేస్తోంది. సేంద్రియ విధానంలో తయారుచేసిన ఎరువును ఉపయోగించడం, దేశీయ విత్తనాలు తిరిగి ప్రవేశపెట్టడం, పంటల వైవిధ్యీకరణ, నేల సారాన్ని కాపాడుతూ సాగు చేయడం వంటి వాటిని ఇది ప్రోత్సహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది రైతులు, ముఖ్యంగా మహిళా రైతులతో కలిసి 5లక్షల హెక్టార్లలో ఈ సంస్థ ప్రకృతి సేద్యం చేస్తోంది. గుల్బెంకియన్ ఫౌండేషన్‌ను 2020లో ఏర్పాటుచేశారు. అప్పటినుంచి మానవాళికి ముప్పుగా పరిణమిస్తున్న పర్యావరణ మార్పులు, జీవవైవిధ్య నష్టాలు వంటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలకు ఏటా ఈ అవార్డులు అందిస్తున్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం: ఎమ్మెల్యే

**గుంటూరు, జూలై12(పీపుల్స్ మోటివేషన్) :**

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ర రామాంజనేయులు అన్నారు. వట్టిచేరుకూరు మండలం కొర్నేపాడులోని రైతు నేస్తం ఫౌండేషన్‌లో 'చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం - అవగాహన' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ వైద్యులు డాక్టర్ ఖాదర్ వలీ, ఆయన కుమార్తె డాక్టర్ సరళ ఖాదర్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులతో మాట్లాడారు. పద్మశ్రీ వెంకటేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అవినీతి నుంచి బయటపడేందుకు కెసిఆర్ యత్నాలు

**అందుకే ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపుతున్నారు**
**కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు**

**హైదరాబాద్,జూలై12(పీపుల్స్ మోటివేషన్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్వయంగా కేసీఆరే కాంగ్రెస్‌లోకి పంపుతున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. శంషాబాద్‌లో జరిగిన బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ అవినీతి నుంచి బయట పడేందుకు కాంగ్రెస్‌కు... కేసీఆర్ సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఏకైక గ్యారంటీ నరేంద్ర మోదీ అని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు కూడా మోదీ మాత్రమే గ్యారంటీ అంటున్నారని ఆయన చెప్పారు. సెక్యూరిటీ లేకుండా ఉస్మానియా యూనివర్సిటీకి రావాలని రాహుల్ గాంధీకి ఆయన సవాల్ విసిరారు. రాహుల్ గాంధీని సొంత పార్టీ వారే ప్రధాని అభ్యర్థిగా అంగీకరించ లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు బీజేపీ పెద్ద పీట వేస్తుందన్నారు. కార్యకర్తల గెలుపే రాష్ట్ర బీజేపీ నాయకత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీతో తెలంగాణ ప్రజలు మోసపోయారన్నారు. నిరుద్యోగులను పోలీసుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అణిచి వేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను ప్రజలు వ్యతిరేకించారనటానికి లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కార్యకర్తల పోరాటంతోనే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి 8సీట్లు వచ్చాయన్నారు. రైతులను మోసం చేసే విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్?..

## దేవనకొండ ఎస్సీ కాలనీలో ఫ్రైడే నిర్వహించిన వైద్య సిబ్బంది

**ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి: డాక్టర్ కళ్యాణ్**

**దేవనకొండ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్):-**



ఈరోజు డ్రైలై ఫ్రైడే సందర్భంగా దేవనకొండ ఎస్సీ కాలనీ డాక్టర్ కళ్యాణ్ సార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈరోజు ఎస్సీ కాలనీలో చాలా చోట్ల కాలువలు పూడికపోవడం వలన రోడ్డు మీదనే నీరు ప్రవహించడం వలన ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ విషయాన్ని ప్రజలు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకొని వచ్చినారు కావున వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది కాలువలను పూడిక తీసి స్ప్రేయింగ్ మందులు చేయించవలసినదిగా డాక్టర్ కోరారు. అదేవిధంగా లారో ఉన్న గ్రామాలలో ఆశలు వెంటనే లార్వా నులేకుండా చేయాలని డాక్టర్ ఈ సందర్భంగా ఆశలు తెలియజేశారు. ఇందులో సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా రంగస్వామి జయలక్ష్మి ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్పి ఆశలు పాల్గొన్నారు.

## చిన్నారి వాల్మీకి వసంతని అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**ఆలూరు, జులై 12 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల జిల్లా పగిడియాల మండలం మచ్చుమర్రి గ్రామంలో ఈనెల 7వ తేదీన ఆదివారం రోజు ఆడుకోవడానికి బయటకు వెళ్లిన ఐదో తరగతి చదువుతున్న వసంతి అనే తొమ్మిది సంవత్సరాల అమ్మాయి వాల్మీకి వసంత. అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తీసుకొని పోయి అత్యాచారం చేసి పాప తల్లిదండ్రులకు చెప్తానని భయంతో వసంతిని హత్య చేసి పక్కనే ఉన్న కాలువలో వేయడం అమానుషమని. వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన యువకులు ముగ్గురిని పోలీసులు కఠినంగా శిక్షించాలి అని ఎమ్మెల్యే విరుపాక్షి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముగ్గురు నిందితులను ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర హెూం మంత్రి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10 లక్షల ఆర్థిక సహాయం ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు ఏ మూలన కూడా జరగకుండా రాష్ట్ర మొత్తం నిర్ఘాంతమైపోయేలా ఎన్కౌంటర్ చేసి వసంతి ఆత్మ శాంతించేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడవకముందే రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పయని ఆయన విమర్శించారు.

## విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

**దేవనకొండ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్):-**




దేవనకొండ కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు ఫ్రైడే డ్రై డే సందర్భంగా శుక్రవారం సీజనల్ వ్యాధులపై డాక్టర్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ మాట్లాడుతూ స్కూల్ నందు హాస్టల్ నందు ఉండే విద్యార్థులకు దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా డయేరియా వ్యాధి గురించి కూడా తెలియజేశారు మరియు హాస్టల్లో ఉండే విద్యార్థులు తమ గదులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఇంటి బయట తన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు ఆ విధంగా ఎప్పుడైతే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుంటాము ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటామని తెలియజేశారు అదేవిధంగా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీత అధ్యాపక బృందం సబ్ యూనిట్ ఆఫీసర్ %రూఎజ% సూపర్వైజర్స్ రంగస్వామి జయలక్ష్మి హనుమంతమ్మ ఏఎంఎంలు %మీనూ% ఆశలు ఈ కార్యక్రమంలో ఫాల్గొన్నారు.

## మానవులు వృక్ష సంపదను కాపాడుకోవాలి



**చెన్నారావుపేట, జులై 12 (పీపుల్స్ మోటివేషన్):-**

శుక్రవారం మండల కేంద్ర ంలోని సిద్ధార్థ హైస్కూల్లో 75వ వన మహెూత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంట మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్ తరాలకు వర్షాలు సమృద్ధిగా కురవాలంటే వృక్షాలు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మధుసూదన్,సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయ గోపాల్ రెడ్డి. ప్రధానోపాధ్యాయులు అండే%శ్రీ% కరుణాకర్ రెడ్డి. జక్కుల జగదీశ్వర్. మేడి రమేష్ గౌడ్. కొండపర్తి కృష్ణమోహన్. వల్ల వేణు . దామెర గణేష్. బద్రు. పొన్నం రమేష్ ,చేరాలు, రాజు, కుమారస్వామి ,వీరాచారి. జున్నుతుల కవిత. నామాల సృజన . స్వప్న, రోజా, దివ్య జ్యోతి, గీత,శైలజా ,సునీత, రోజా. సంధ్య ,మౌనిక ,కవిత, శిరీష జ్యోతి, రజిత, పద్మ, లావణ్య ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ హార్టికల్చర్ అధికారిగా తరుణ్ నియామకం

**నెక్కొండ, జులై 12 (పీపుల్స్ మోటివేషన్):-**



నెక్కొండ డివిజన్‌లోని ఉద్యాన రైతులకు గణనీయమైన అభివృద్ధిలో, కొత్త ఉద్యానవన అధికారిగా తరుణ్‌ని నియమించారు. అతని అధికార పరిధి చెన్నరావుపేట మరియు ఖాన్‌పూర్ ప్రాంతాలను కలిగి ఉంది, ఉద్యానవన రైతుల ఆందోళనలు మరియు విచారణలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. చెన్నారావుపేట, ఖాన్‌పూర్, రైతులకు అత్యంత శ్రద్ధతో సేవ చేసేందుకు నేను కట్టుబడి ఉన్నాను అని తరుణ్ వ్యాఖ్యానించారు. ప్రతి రైతు ఉద్యాన పంటలు మరియు వ్యవసాయ పద్ధతులకు సంబంధించి సకాలంలో సహాయం మరియు మార్గదర్శకత్వం పొందేలా చూడడమే నా ప్రాధాన్యత అని అన్నారు. హార్టికల్చర్ సంబంధిత విషయాలకు సంబంధించిన ఏవైనా సందేహాలు లేదా సహాయం కోసం రైతులు నేరుగా 8977714053 నంబర్‌కు తరుణ్‌ను సంప్రదించాలని ప్రోత్సహించబడ్డారు.

## జంట హత్యల కేసులో నిందితుడి అరెస్ట్

**వరంగల్, జూలై12(పీపుల్స్ మోటివేషన్) :**

వరంగల్ జిల్లాలో జంట హత్యల కేసులో నిందితుడు నాగరాజును అరెస్టు చేసినట్టు డీసీపీ రవీందర్ తెలిపారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారు చింతల్‌తండాలో జరిగిన దారుణ ఘటన వివరాలను నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ వెల్లడించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయి దక్కట్లేదనే హత్యలు చేశాడు. 9వ తరగతి నుంచి అమ్మాయి, ఆటో డ్రైవర్ మేకల నాగరాజు అలియాస్ బన్నీతో పరిచయం ఉంది. అమ్మాయి మేజర్ అయ్యాక ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజుల తర్వాత అతనితో ఉండలేనని దీపిక (21) పుట్టింటికి వచ్చేసింది. దీపిక దక్కకపోవడానికి తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్ (45), సుగుణ (40) కారణమని వారిపై కక్ష పెంచుకుని నాగరాజు హత్య చేశాడు. అందరినీ చంపేద్దామనే గురువారం తెల్లవారుజామున వేట కొడవలి తీసుకొని యువతి ఇంటికి వెళ్లాడు. బయట నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణలపై విచక్షణ రహితంగా దాడి చేశాడు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శనివారం । జూలై । 13 । 2024

జనరల్ న్యూస్ 03

# గులాబీ నేతల్లో మౌనం...

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంలో కూర్చున్న భారత రాష్ట్ర సమితికి ఫిరాయింపుల భయం పట్టుకుంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్ చేస్తోంది. ఇంకోవైపు పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కేసుల ఉచ్చు బిగిసుకుంటోంది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత ఇంకా బెయిల్ రాక జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రత్యర్థిగా ఉంది. దీంతో ఈ రానున్న రోజులు మరింత పార్టీకి గడ్డుకాలంగా కనిపిస్తుందని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. ఇన్ని పరిణామాల మధ్య పార్టీ కీలక నేతలు కేటీ రామారావు, హరీష్ రావు వారం రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు. కవిత మెయిల్ కోసం న్యాయవాదులతో చర్చలు అంటూ బయటకు చెప్తున్నా, అసలు కారణం వేరే ఉందని పార్టీలో తీవ్రంగా చర్చ జరుగుతుంది. బీజేపీతో పొత్తు వైపుగా బీఆర్ఎస్ వెళు తుందని మరో వైపు బయట ప్రచారం జరుగుతుంది. అసలు ఢిల్లీలో ఆ ఇద్దరు నేతలు ఎవరిని కలిశారు ఎవరితో సంప్రదింపులు జరిపారు అన్నదీ సస్పెన్స్ గానే మిగిలింది. అటు ఢిల్లీ నుంచి రాగానే ఆ ఇద్దరు నేతలు వరుసగా రెండు రోజుల నుంచి ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ తో భేటీ అయ్యారు. రోజంతా ఢిల్లీ పరిణమాలపై చర్చలు జరుపారు. తాజా రాజకీయ పరిణామాలను బట్టి చూస్తే, ఇప్పుడు బీఆర్ఎస్ ముందున్న సవాలు రెండు. ఒకటి పార్టీని కాపాడుకోవడం, పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం. రెండు కేసుల నుంచి బయటపడడం, కొత్తగా రాబోయే కేసులను ఎదుర్కోవడం. ఈ రెండు అంశాలపైనే రెండు రోజులుగా తీవ్రమైన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తును కాపాడుకుని, ఎమ్మెల్యేలు చేజారుతున్న కిందిస్థాయి క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆలోచన. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు తీవ్రతరం చేయాలి. కలిసి వచ్చే పార్టీలు సంఘాలతో ఒక వేదిక క్రియేట్ చేయాలనేది మరో ఆలోచనగా కనిపిస్తోంది. వీటన్నిటితోపాటు ప్రభుత్వం వేసిన రెండు కమిషన్లతోపాటు రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై ఇంకొన్ని కేసులు బీఆర్ఎస్‌కు ఛాలెంజ్‌గా మారనున్నాయి. వాటిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొని అవినీతి మరకలు పార్టీకి అంటకుండా చూసుకోవడం ఇప్పుడున్న పెద్ద సవాల్. ఈ రెండు అంశాలపైన త్వరలో అత్యంత కీలక నిర్ణయాలు ఉంటాయని పార్టీలో అంతా భావిస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా మారిన తర్వాతే డౌన్ ఫాల్ స్టార్ట్ అయిందని కార్యకర్తల అభిప్రాయం. పార్టీకి సంబంధించిన సీనియర్ లీడర్ వినోద్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. టెక్నికల్ గా పార్టీ పేరును ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేకున్నా, ఇందుకోసం ఓ ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని కూడా గులాబీ అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.



# నీట్ పేపర్ సూత్రధారి రాకీ అరెస్ట్

**పాట్నా, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేపర్ లీకేజీలో కీలక సూత్రధారిని సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ మేరకు అనుమానితుడు రాజేశ్ రంజన్ అలియాస్ రాకీ అనే వ్యక్తిని పట్నాలో గురువారం మధ్నాహ్నం సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో బీహార్‌లోని పట్నాలో రెండు చోట్ల, కోల్‌కతాలోని మరికొన్ని ప్రాంతాల్లో సీబీఐ సోదాలు నిర్వహించాయి. ఈ నేరానికి సంబంధించి పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. నిందితుడిని విచారించేందుకుగాను స్థానిక కోర్టు 10 రోజుల పాటు సీబీఐ కస్టడీ విధించింది. ఈ కేసులో బుధవారం ఇద్దరిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య 12 మందికి దాటింది. దేశవ్యాప్తంగా నీట్ పేపర్ రాకెట్‌పై దర్యాప్తు బాధ్యతలు చేపట్టిన సీబీఐ ఆరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ప్రథమ సమాచార నివేదికలో దాఖలు చేసింది. నీట్ పేపర్ లీకేజీకి హజారీబాగ్ స్కూల్‌తో సంబంధాలు ఉన్నాయని సీబీఐ వర్గాలు తెలిపాయి. అక్కడి నుంచి లీకైన పేపర్లు బీహార్‌కు చేరుకున్నాయని ఓ సీబీఐ అధికారి తెలిపారు. పేపర్ లీకైన క్రమాన్ని వివరిస్తూ%ే% మే 5న జరగాల్సిన పరీక్షకు సంబంధించిన తొమ్మిది సెట్ల పేపర్లు భద్రపరిచేందుకు రెండు రోజుల ముందుగానే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కు నీట్ యూపీ క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయి. అక్కడి నుంచి పరీక్ష కేంద్రంగా ఉన్న హజారీబాగ్‌లోని ఒయాసిస్ స్కూల్‌కు రెండు సెట్‌లను తరలించారు. పాఠశాలకు చేరుకునేలోపు వాటికి వేసి ఉన్న సీల్స్ తొలగించి ఉన్నాయి. ప్రశ్న పత్రాలు సీల్ చేయని సమయంలో అక్కడ రాకీ ఉన్నట్లు ఏజెన్సీ వర్గాలు తెలిపాయి. అతను ప్రశ్నలను ఫోటోలు తీసి వాటికి సమాధానాలు గుర్తించే ముఠాకు చేరవేశాడు. పేపర్‌కు సమాధానాలు గుర్తించిన తర్వాత నీట్ అభ్యర్థులతో బేరసారాలు చేసి, లక్షల్లో దోచుకున్నారు. రెండు దశాబ్దాలుగా పేపర్ స్కామ్‌లో పరారీలో ఉన్న ఈ రాకెట్‌లోని మరో కీలక వ్యక్తి సంజీవ్ ముఖియాతో కూడా రాకీ టచ్‌లో ఉన్నాడు. విచారణలో ప్రశ్నాపత్రం ఎందరికి చేరింది అనే విషయం బయటపడే అవకాశం ఉంది. ఇప్పటివరకూ రెండూ చోట్ల పేపర్ లీక్ అయినట్లు అధికారులు గుర్తించారు. అయితే పేపర్లు ఎక్కడి నుంచి లీక్ అయ్యాయో స్పష్టంగా తెలియనప్పటికీ, బ్యాంకు బ్రాంచ్ నుంచి స్కూల్ రవాణా చేస్తున్నప్పుడు మార్గం మధ్యలో పేపర్ బయటకు వచ్చి ఉంటుందని సీబీఐ వర్గాలు అనుమానిస్తున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి ఈ ఏడాది మే 5వ తేదీన నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షకు దేశ వ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలు ప్రకటించిన తర్వాత 67 మందికి ఫస్ట్ ర్యాంకులు రావడంతో ఒక్కసారిగా






దేశమంతా షాక్‌కు గురయ్యారు. వీరిలో ఒకే కోచింగ్ సెంటర్‌లో 720 మార్కులు సాధించిన ఆరుగురికి ఫస్ట్ ర్యాంకులు వచ్చాయి. మరోవైపు ప్రశ్నాపత్రం ఆలస్యంగా అందించారన్న కారణంలో 1,563 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడం వివాదానికి దారి తీసింది. అయితే గ్రేస్ మార్కులు ఇచ్చిన వారందరికీ రీటెస్ట్ పెట్టి, కొత్త ర్యాంకులు ప్రకటించినా.. ప్రస్తుతం పేపర్ లీక్ వ్యవహారం తేలాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నీట్ పరీక్ష మరోసారి పెట్టాలని డిమాండ్లు వస్తున్నప్పటికీ కేంద్రం మాత్రం.. లీకేజ్ స్థానికంగానే ఉందని చెబుతోంది. సోషల్ మీడియాలో పేపర్లు షేర్ చేయలేదని పేర్కొంటోంది. మరోవైపు ఇందుకు సంబంధించి సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్ల విచారణను జులై 18కి వాయిదా పడింది.

## మార్క్ చూపించేసిన జితేందర్



**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ కొత్త పోలీస్ బాస్‌గా జితేందర్ నియమితులయ్యారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన అనూహ్యంగా తెరపైకి వచ్చారు. సీనియారిటీ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్న జితేందర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కొత్త పోలీస్‌బాస్‌గా నియామకానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. వెంటనే సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే ఆయన బాధ్యలు చేపట్టారు. రేవంత్‌రెడ్డి అనుమతి ఇవ్వడంతోనే ఉత్తర్వుల జారీ, బాధ్యతల స్వీకరణ చకచకా జరిగాయి. ఇక కొత్త డీజీపీగా బాధ్యతలు చేపట్టిన జితేందర్ వెంటనే తన మార్కు పాలన మొదలు పెట్టేవారు. తనకు అవసరమైన టీంను సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలో ఒకరు ఇద్దరు కాదు ఏకంగా 15 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ చేసిన వారిలో కొందరికి కీలక బాధ్యతలు అప్పగించారు గతంలో రాచకొండ కమిషనర్‌గా పని చేసిన మహేష్ భగవత్‌ను శాంతిభద్రతల అదనపు డీజీపీగా బదిలీ చేశారు. ఇక వరంగల్ సీపీగా బాధ్యతలు నిర్వహించిన సుధీర్ బాబును రాచకొండ సీపీగా పదోన్నతి కల్పించారు. తెలంగాణలో పాలనపై దృష్టిపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ఈమేరు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల బదిలీలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇటీవలే ఐఏఎస్ లను బదిలీ చేసిన సీఎం ఇప్పుడు ఐపీఎస్‌లపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే ఏకంగా పోలీస్‌బాస్‌నే మార్చేశారు. తర్వాత కొత్త పోలీస్ బాస్‌తో 15 మంది ఐపీఎస్‌లను బదిలీ చేయించారు. హోంగార్డులు, ఆర్గనైజేషన్ అదనపుగా డీజీగా స్వాతి లక్రా, గ్రేహౌండ్స్ ఏడీజీగా స్టీఫెన్ రవీంద్ర, పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా విజయ్‌కుమార్‌ను నియమించారు. ఇక కొత్త డీజీపీ జితేందర్ పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగిసిన నాటినుంచి సీఎం రేవంత్‌రెడ్డి పోలీస్ బాస్ మార్పుపై కసరత్తు చేశారు. ఈ క్రమంలో కొందరు సీనియర్ల పేర్లు పరిశీలించారు. అవకాశం మాత్రం అనూహ్యంగా 1992 బ్యాచ్ ఐపీఎస్ జితేందర్‌కు కల్పించారు. డీజీపీ, సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీకుమార్ డిసెంబర్ 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడుతున్న సమయంలో రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఎన్నికల సంఘం అతడిని సస్పెండ్ చేసింది. ఆయన స్థానంలో రవిగుప్తాను డీజీపీగా నియమించింది. తాజాగా జింతేదర్‌ను సీఎం రేవంత్ నియమించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిననాటి నుంచి పోలీస్ అధికారుల బదిలీలు జరుగుతూనే ఉన్నాయి. అయితే డీజీపీని మాత్రం సీఎం ఇంతకాలం మార్చలేదు. డీజీపీగా నియమించాలంటే సీనియారిటీ, సమర్థత ముఖ్యం. సీనియారిటీ జాబితాలో 1990 బ్యాచ్‌కు చెందిన రవి గుప్తా ఉన్నాడు. తర్వాత స్థానంలో 1991 బ్యాచ్‌కు చెందిన రాజీవ్‌రతన్ ఉండగా ఆయన ఇటీవలే మరణించారు. ఇక మూడో స్థానంలో 1991 బ్యాచ్‌కే చెందిన సీవీ. ఆనంద్ ఉన్నారు. నాలుగో స్థానంలో 1992 బ్యాచ్‌కు చెందిన జితేందర్ ఉన్నారు. రాజీవ్ రతన్ తర్వాత ఈయన మూడో స్థానానికి వచ్చారు. రవి గుప్తా తర్వాత సీవీ ఆనంద్‌కు డీజీపీ పదవి రావాలి. కానీ ఆయన గొర్రెల స్కాంతోపాటు పలు కేసుల విచారణలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా జితేందర్ డీజీపీ అయ్యారు. అనుభవం, సమర్థత, వివాద రహితుడు కావడంతోనే సీఎం జితేందర్‌వైపు మొగ్గు చూపారు. ఇదిలా ఉండే డీజీపీ నియామకం కోసం 1993 బ్యాచ్‌కు చెందిన శివధర్‌రెడ్డి పేరును కూడా రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అయితే ఆయన ప్రస్తుతం అదనపు డీజీపీ హోదాలో ఉన్నారు. డీజీపీ హోదాలో ఉన్న రాజీవ్ రత్ కన్నుమూయడం, సందీప్ శాండిల్యా పదవీ విరమణ చేయడంతో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. అదనపు డీజీల సీనియారిటీ జాబితాలో ఉన్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్నారు. ఈయనతోపాటు శివధర్‌రెడ్డికి డీజీపీగా పదోన్నతి రావాల్సి ఉంది. ప్రక్రియ పూర్తి కాకపోవడంతో లైన్ క్లియర్ కాలేదు.

## 16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈ నెల 16వ తేదీన కలెక్టర్లు,ఎస్పీలతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు పాల్గొంటారు. బదిలీల ప్రక్రియ, ఉన్నతాధికారుల బదిలీలు పూర్తయిన నేపథ్యంలో సమావేశం జరగనుంది. ప్రజా పాలన, ధరణి, వ్యవసాయం - కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం- సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, లా & ఆర్డర్ మరియు సెక్యూరిటీ సంబంధిత సమస్యలు, -మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం లాంటి అంశాలను భేటీలో సమీక్షిస్తారు.

## 24 నుంచి టీజీ అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. బడ్జెట్ సమావేశాలను 2024, జూలై 24వ తేదీ నుంచి ప్రారంభించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈ మేరకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లతోపాటు సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ నెల 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు, సీఎస్, డీజీపీ, అధికారులు హాజరయ్యారు. ప్రస్తుతం రైతు భరోసా విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం జిల్లాలో పర్యటిస్తోంది. ఈ కమిటీ సేకరించిన వివరాలపై అసెంబ్లీలో చర్చించనున్నారు. అలాగే పూర్తి స్థాయి బడ్జెట్ ను కూడా అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలాగే జాబ్ క్యాలెండర్ ను సైతం ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

**మచిలీపట్నం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. జలజీవన్ మిషన్ ద్వారా 365 రోజులు తాగునీరు అందించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమావేశమైన ఆయన పెండింగ్ పనులపై సమీక్షించారు. రానున్న 50 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని జలజీవన్ మిషన్ కింద నిధులు సమీకరిస్తామన్నారు. మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను కూడా మరింత వేగవంతం చేసేలా కృషి చేస్తామన్నారు. అలాగే ప్రకాశం బ్యారేజ్ దిగువన 4 టీఎంసీ ల నీళ్లు నిల్వ చేసేలా మరో రెండు వంతెనల నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు ఎంపీ బాలశౌరి తెలిపారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి**



**మంథని, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మ వాడలో చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ కొట్టె పద్మ రమేష్ తో కలిసి 8వార్డు లో డ్రైడే- ఫ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లలో నిల్వ నీటిని ఉంచుకోవద్దని వాటిని ఎప్పటికప్పుడు పారబోయాలన్నారు. అలాగే వార్డు లోని పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలని వార్డ్ ఆఫీసర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కొట్టె రమేష్, మున్సిపాల్ సిబ్బంది ఆశ వర్కర్స్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చదువులో ముందు, అల్లరిలో వెనుక ఉండాలి

**విద్యాలయాల్లో ర్యాగింగ్‌కు చోటివ్వకూడదు**

**సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

విద్య నేర్చుకోవడంతోపాటు చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయ రాం రెడ్డి అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ. విద్యార్థులు సోదర భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలని అన్నారు. ఒకరిని ఒకరు ర్యాగింగ్ చేసుకొని బాధపెడితే అది సంస్కారం కాదు అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ ను అలవాటు చేసుకోకూడదు అని జడ్జి అన్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకూడదు అని సూచించారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే జీవితాలు విచ్ఛిన్నం అవుతాయని జడ్జి అన్నారు. ఎవరికి ఆపద వచ్చినా కూడా జిల్లా న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాది మచ్చ వసంత, అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి ప్రకాశ్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే 14 మంది ప్రజాప్రతినిధులు పార్టీ మారగా... ఇప్పుడు మరికొందరు అదే లైన్‌లో ఉన్నారు. ఇవాళ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం గూటికి చేరనున్నారు. ఇదే బాటలో మరో ఆరేడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారనే టాగ్ బలంగా వినిపిస్తోంది. పార్టీ నేతల వలస కట్టడికి బీఆర్ఎస్ అధినాయకత్వం చేస్తున్న కట్టడి ఎలాంటి ఫలితం ఇవ్వడం లేదు. ఫిరాయింపులు నిరోధించేందుకు కోర్టుల్లో పోరాటం, నేతలను బుజ్జగించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏవీ ప్రభావం చూపడం లేదు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న వారంతా ఇప్పుడు పార్టీ ఫిరాయించడానికి ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదు. తాజాగా గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలోని ఎమ్మెల్యేలంతా పార్టీ మారడానికి సిద్ధపడ్డట్టు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేరికను కన్ఫామ్ చేశారు. అదే బాటలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఉన్నారు. వచ్చే వారంలో రోజుల్లో వలస తీవ్ర మరింత ఎక్కువగా ఉంటుందని ఇరు పార్టీల నాయకులు అంటున్నారు. పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యేలు తమ సన్నిహితులతో మాట్లాడుతున్నారు. ఫోన్‌లలో ప్రత్యేక మీటింగ్‌లు పెట్టుకొని పార్టీ మార్పు, ఇతర పరిణామాలపై చర్చించుకుంటున్నారు. వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాత కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారు చేసుకుంటున్నారు. ఇప్పటికే 7 ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు, ఒక ఎంపీ కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ స్థానానికి కేకే రాజీనామా చేయడం ఆమోదం కూడా జరిగిపోయింది. మిగతా వాళ్లు మాత్రం రాజీనామాలపై నోరు ఎత్తడం లేదు. ఈ మధ్య కాలంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ అధికార పార్టీ అక్రమంగా తమ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంటుందని ఆరోపించారు. గతంలో తాము పార్టీ ఎల్పీలను మాత్రమే పార్టీలో విలీనం చేశామని ఎమ్మెల్యేలను చేర్చుకోలేదని అది ఫిరాయింపు కాదని అంటున్నారు. అదే సూత్రాన్ని కాంగ్రెస్ పాటించాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేల్లో 12 మందిని చేర్చుకొని సీఎల్పీని విలీనం చేసుకున్నారు. ఇప్పుడు అదే ఫార్ములాను రేవంత్ రెడ్డి ఫాలో అవుతున్నారట. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 38 ఎమ్మెల్యేలను గెలిచింది. వీరిలో ఇప్పటికే ఏడుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు మరో ఆరేడుగురు పార్టీ మారేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా 26 మందిని అంటే 2/3 వంతును కాంగ్రెస్‌లో చేర్చుకొని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేయించాలని చూస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

**15 రోజుల్లో విలీనం..**

దిహేను రోజుల్లో భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్షం కాంగ్రెస్ పార్టీ ఎల్పీలో విలీనం అవుతుందని .. కాంగ్రెస్ లోకి ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రకటించారు బీఆర్ఎస్‌లో నలుగురు మాత్రమే ఎమ్మెల్యేలు మిగులుతారని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపాడని.. కేసీఆర్ ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదన్నారు. ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో హిమాయత్ నగర్ డివిజన్ కు సంబంధించిన కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన దానం నాగేందర్ మీడియాతో మాట్లాడారు. ఎవరైనా ఎమ్మెల్యేకు అపాయింట్‌మెంట్ ఇచ్చినా ప్రగతి భవన్‌లో గంటల తరబడి వెయిట్ చేయించేవారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఉండదన్నారు. స్వేచ్ఛ ఉంటుందని అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పై నమ్మకం లేకనే %మీరూ% లు కాంగ్రెస్ లో చేరుతున్నారని.. బీఆర్ఎస్ లో ఎమ్మెల్యే లను పురుగుల్లా చూసేవారు... అందుకే విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్ లో చేరుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో అందరికి విలువ ఉంటుందన్నారు. గతం లో కాంగ్రెస్ హయాంలో %మీరూ% లకు స్పెషల్ డవలప్మెంట్ ఫండ్ ఉండేదిని.. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం అంటే అసలు ఫండే లేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని.. వాటి వివరాలు త్వరలో బయట పెడతానని ప్రకటించారు. 10 ఏళ్లలో కేటీఆర్ బినామిలు వేల కోట్లు దండుకున్నారు...త్వరలో సాక్ష్యాలతో సహా బయటపెడుతానని ప్రకటించారు. ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి ఆరు నెలల్లో అధికారంలోకి వస్తామని మేకపోతు గంభీరం చూపిస్తున్నారని.. సొంత కుటుంబ సభ్యురాలు కవిత జైల్లో ఉంటే ఆమెను బయటకు తీసుకురాకుండా... రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సెషన్ లోపు బీఆర్ఎస్ ఎల్పీ కాంగ్రెస్ లో విలీనం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నారని దానం నాగేందర్ వ్యాఖ్యలను బట్టి స్పష్టమవుతోందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ లో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు చేరారు. పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో చర్చలు జరుపుతున్నారు.

## 15 నుంచి అమ్మ మాట-అంగన్‌వాడీ బాట

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 'అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలుస్తుంది. తెలం గాణలో రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కొత్తగా ప్రీప్రై మరీ సిలబస్ను సిద్ధం చేసింది. చిన్నారుల్ని గుర్తించి ఈ ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్చించేందుకు ఈ నెల 15 నుంచి 20 వరకు అమ్మ మాట- అంగన్వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. ఈ కార్యక్రమం చివరిరోజున సామూహిక అక్షరాభ్యా సాలు నిర్వహించనుంది.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## తవ్వే కొద్ది అక్రమాలు...



**తిరుమల, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తిరుమలలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. వీఐపీలు, వివిధ దర్శనాల విషయంలో ఎన్నెన్నో అవకతవకలు బయటపడ్డాయి. ఒకేరోజు పదుల సంఖ్యలో బ్రేక్ దర్శనాలు కొనసాగాయి.మంత్రులు, ప్రజా ప్రతినిధుల వెంట పదుల సంఖ్యలో అనుచరులు బ్రేక్ దర్శనానికి వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇప్పుడిప్పుడే అవి వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా దర్శన టికెట్ల విషయంలో సైతం భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది.శ్రీవారి ప్రత్యేక దర్శనం, ఆర్జిత సేవా టిక్కెట్లు ఒకే ఫోన్ నెంబర్ తో ఎక్కువ టికెట్లు పొందారని టీటీడీ ఐటీ విభాగం సిబ్బంది పరిశీలనలో వెలుగు చూడడం గమనార్హం. ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ గా మారింది.చిత్తూరు జిల్లాకు చెందిన వైసిపి మాజీ మంత్రుల పేరుతో భారీగా బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు అందినట్లు తెలుస్తోంది. గత ఏడాది 100 ఫోన్ నెంబర్లతో అధిక సంఖ్యలో ప్రత్యేక దర్శనం టికెట్లు, ఆర్జిత సేవా టిక్కెట్లు తీసుకున్నారని,తరువాత వాటిని ఇతరులకు విక్రయించారని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది ఒకే ఫోన్ నెంబర్తో 34 సార్లు దర్శన టికెట్లు బుక్ చేశారని అధికారుల పరిశీలనలో వెలుగు చూసింది. పేరుకే ఆన్ లైన్ అని.. గోల్ మాల్ భారీగా జరిగిందని ఐటీ విభాగం చెబుతోంది. ఆన్లైన్ లో ఓ వ్యక్తి అయితే తన ఫోన్ నంబర్ తో 1279 సార్లు ఆర్జిత సేవా టిక్కెట్లు బుక్ చేసుకున్నాడని తాజాగా వెలుగు చూసింది. ఇది సామాన్య విషయం కాదని.. ఇంటి దొంగల సహకారం లేనిదే సాధ్యపడదని టీటీడీ అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈవో శ్యామలరావు దీనిపై సీరియస్ గా దృష్టి సారించారు. ప్రత్యేక విచారణకు ఆదేశించారు.

సుదీర్ఘకాలం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ధర్మారెడ్డి వ్యవహరించారు. దీంతో అక్రమాలకు అడ్డాగా తిరుమల మారిపోయిందన్న విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా వైసిపి ప్రజాప్రతినిధుల సిఫారసులకు పెద్దపీట వేశారన్న విమర్శ ఉంది. అప్పట్లో కొందరికి లబ్ధి చేకూరేందుకు టీటీడీ సిబ్బంది కూడా చూసీ చూడనట్టు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరో ఫోన్ నెంబర్తో అయితే 403 సార్లు ప్రత్యేక దర్శనం టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు బుక్ చేశారని వెలుగు చూసింది. ఇంకో నెంబర్తో అయితే ఏకంగా 807 గదులు బుక్ చేశారని వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోంది. ఓ వ్యక్తి సంవత్సరంలో 807 సార్లు తిరుమల వచ్చి ఉండడం ఎలా సాధ్యం అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అధికార వర్గాలు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. రోజుకు రెండుసార్లు గదులు బుక్ చేసిన కూడా ఒక సంవత్సరంలో 807 గదులు బుక్ చేయడం అసాధ్యమని..దీని వెనుక మాఫియా ఉందని.. భారీగా అవకతవకలు చోటుచేసుకున్నాయని.. సమగ్ర దర్యాప్తు కావాలని భక్తులు కోరుతున్నారు.వైసిపి పాలనలో తిరుమలలో అనేక అవకతవకలు వెలుగు చూశాయి. కానీ ప్రభుత్వం చూసి చూడనట్టుగా వ్యవహరించింది. ఫలితంగా అవినీతి పతాక స్థాయికి చేరుకుంది. ప్రత్యేక దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టిక్కెట్లు, గదులు.. ఇలా అన్నింటిని దళారుల చేతిలో పెట్టి బ్లాక్ లో విక్రయించేవారన్న అనుమానాలు ఉన్నాయి. గత ఏడాది 100 ఫోన్ నెంబర్లతో అధికంగా టిక్కెట్లు కేటాయించడాన్ని అధికారులు గుర్తించారు. ఆ ఫోన్ నెంబర్లు ఎవరివి?టిక్కెట్లు ఎందుకు బుక్ చేశారు?నిజంగా టిక్కెట్లు అర్హులకు అందించారా? లేకుంటే బ్లాక్ లో అమ్మేశారా? అనేది ఆరా తీసే పనిలో పడ్డారు టీటీడీ సిబ్బంది. గత వైసీపీ ప్రభుత్వంలో చేతివాటం చూపించిన దళారులతోపాటు కొందరు టీటీడీ ఉద్యోగులు ఆందోళనతో ఉన్నారు. త్వరలో వీరికి చుక్కలు కనబడడం ఖాయమని తెలుస్తోంది.

## భద్రాద్రిలో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతుంది. మూడు రోజుల క్రితం 4,లేదా 5 అడుగుల మేర ప్రవహించి స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయానికి 11.5 అడుగులు చేరి ప్రవహిస్తోంది. కొన్ని రోజులుగా నీటిమట్టం తక్కువగా ఉండి ప్రవహించిన గోదావరి ఎగువన కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతంలో ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి వర్షపునీరు రావడంతో తాలిపేరు వద్ద అన్ని గేట్లను వదిలి దిగువన ఉన్న గోదావరి లోనికి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం 11.5 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రానికి మరో రెండు అడుగులు వరకు చేరవచ్చు అని సి డబ్ల్యూ సి అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు గోదావరి వరద ముంపు ప్రాంతాలను గుర్తించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎడారిని తలపించిన గోదావరి నేడు ఎగువ నుంచి వస్తున్న వరద నీటి వల్ల జలకళను సంతరించుకుంది. గోదావరికి కొత్తనీరు చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి పరివాహక ప్రాంతం వరద నీటితో కళ కళ లాడుతోంది. స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద ఇసుకలో ఉన్న గోదావరి నీటిమట్టం క్రమంగా స్నానగట్టాల మెట్ల వద్దకు చేరుకుంటుంది.

## టీబీజేపీ కొత్త బాస్ ఎవరు

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈ నెలఖరుకే కొత్త సారథికి పగ్గాలు అప్పగించే ఛాన్స్ కనిపిస్తోంది. అందరికంటే ముందు రేసులో ఈటల రాజేందర్ ఉన్నా.. ఆయనకు రఘునందన్, ధర్మపురి అర్వింద్ నుంచి గట్టి పోటీయే ఉంది. ఈ ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కుతుందని ప్రచారం జరుగుతున్న టైమ్‌లో.. ఎవరికివారు తమ బలాబలాలను హైకమాండ్ ముందు ఉంచుతున్నారు. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ తన ఉనికిని క్రమంగా విస్తరిస్తూ వచ్చింది. ఎన్నికలు ఏవైనా కమల వికాసం ఖాయం అనేలా తన కేడర్ ను బలపరుచుకుంది. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఒక బలమైన దిశానిర్దేశం చేసే నాయకుడు ఉండాలని భావిస్తోంది. అయితే కొత్త జాతీయ అధ్యక్షుడి నియామకం ఆలస్యమవుతుండడంతో.. పలు రాష్ట్రాల్లో అధ్యక్షుల మార్పుపై హైకమాండ్ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.హర్యానా ఎన్నికల నేపథ్యంలో ముందుగా అక్కడ బీజేపీ చీఫ్‌ను ప్రకటించారు. ఆ రాష్ట్ర అధ్యక్షుడిగా మోహన్‌లాల్ బడోలీకి బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లోనూ అధ్యక్ష మార్పులు ఉంటాయని తెలుస్తోంది. కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్‌లో ఉన్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా అధ్యక్ష బాధ్యతల్ని మరొకరికి అప్పగించేలా కసరత్తు జరుగుతోంది. గతంలో బండి సంజయ్ కు ఇచ్చిన తరుణంలో తిరిగి ఆయనకే ఆధ్యక్షుడి పగ్గాలు అప్పగిస్తారన్న చర్చ ఓ వర్గంలో జరుగుతోంది. అయితే ఆయనకు కూడా రాష్ట్ర అధ్యక్షునిగా పదవి దక్కే అవకాశాలు కనిపించడం లేదు. దీనికి కారణం ఆయనను కూడా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి పదవి వరించడమే. దీంతో ఇక మిగిలింది ఈటల, ధర్మపురి అర్వింద్, రఘునందన్. ఈ ముగ్గురిలో ఈటలకు అవకాశాలు అధికంగా ఉండటానికి కారణం రాష్ట్రంలో సీనియర్ నేత, బీఆర్ఎస్ లో ఉండి అక్కడి పరిస్థితులు కేసీఆర్ వ్యూహాలు బాగా తెలిసిన వ్యక్తి కావడంతో ఆయనకే రాష్ట్ర అధ్యక్షుడి పదవి దక్కుతుందని ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ఏది ఏమైనా మరో 20 రోజుల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కొత్త రథసారధి ఎవరనే ఉత్కంఠకు తెర తొలగనుంది.

# మల్లారెడ్డి మాస్టర్ ప్లాన్ ఏంటీ

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాజకీయాల్లో మాస్ లీడర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే నేత మాజీ మంత్రి మల్లారెడ్డి. మాస్ మల్లన్నగా అందరూ ముద్దుగా పిలుచుకునే మల్లారెడ్డి తన రాజకీయ జీవితాన్ని కీలక మలుపు తిప్పాలని నిర్ణయించుకున్నారట. స్వతహాగా వ్యాపారవేత్త అయిన మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేతగా బాగా ఫేమస్ అయ్యారు. ఇక 2014లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. తన క్రేజ్ ను మరింత పెంచుకున్నారు. మల్లారెడ్డి అంటేనే ఓ బ్రాండ్గా అందరికీ గుర్తిండిపోయారు. 2014లో తొలిసారిగా మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన మల్లారెడ్డి%ౌ% ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరి%ౌ% రాష్ట్రమంత్రి కూడా అయిపోయారు.ఇక గత ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచినా, బీఆర్ఎస్ ఓడిపోవడంతో మల్లారెడ్డికి కష్టాలు ఎక్కువయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మల్లారెడ్డి అప్పట్లో విసిరిన చాలెంజ్ లతో ప్రత్యర్థుల సంఖ్యను పెంచుకున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వ్యక్తిగతంగా కూడా మల్లారెడ్డికి పొసగకపోవడంతో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వానికి టార్గెట్‌గా మారడంతో అండ కోసం ఎదురుచూసిన మల్లారెడ్డి బీజేపీలో చేరాలని%ౌ% ఆ పార్టీతో టచ్ లోకి వెళ్లారని ప్రచారం జరిగింది. కానీ, మల్లారెడ్డికి బీజేపీలో చేర్చుకునే విషయంలో సానుకూల స్పందన లేకపోవడంతో మరింత ఇబ్బందులు పెరిగిపోయాయట. ఐతే ఈసారి మల్లారెడ్డి వేసిన ప్లాన్‌తో మొత్తం తెలంగాణ రాజకీయం రక్తి కట్టేలా కన్పిస్తోందప్రస్తుతం మల్లారెడ్డితోపాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఈ ఇద్దరూ తొలుత కాంగ్రెస్‌లోకి వెళ్లాలని భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే విభేదాలు ఉండటంతో ఆ పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం పూనుకోవడం, వరుసగా కేసులు నమోదు చేయిస్తుండటం, తన నియోజకవర్గంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ తనను ఒంటరిని చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తుండటం వల్ల%ౌ% హస్తం పార్టీతో చేతులు కలపాలనే ఆలోచనను విరమించుకున్నారు మల్లారెడ్డి.ఆ తర్వాత కమలం గూటికి చేరేందుకు ప్రయత్నించారు. కావాలంటే రాజీనామా చేసైనా బీజేపీ తరఫున పోటీ చేసి గెలుస్తానంటూ ఆఫర్ కూడా ఇచ్చారట. అయితే కారణమేదైనా బీజేపీ నుంచి కూడా రెడ్ సిగ్నలే పడింది. ప్లాన్ %ఏ% కింద కాంగ్రెస్, ప్లాన్ %బీ%గా బీజేపీని ఎంచుకున్న మల్లారెడ్డి.. ఆ రెండు పార్టీల నుంచి ప్రతికూల స్పందనే ఎదురవడంతో ఈ సారి గమ్మత్తైన ప్లాన్ వేశారు. అదే తన పొలిటికల్ కెరీర్‌ను ప్రారంభించిన టీడీపీలో చేరడం ద్వారా తన రాకను అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఒకేసారి చెక్ చెప్పాలని భావిస్తున్నారు మల్లారెడ్డి.తెలంగాణలో టీడీపీకి పెద్దగా బలం లేకపోయినా, తనకు ప్రభుత్వం నుంచి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే టీడీపీలో చేరడం కూడా మంచిదే అన్న ఆలోచనలో పడ్డారు మల్లారెడ్డి. ప్రస్తుతం తెలంగాణ టీడీపీకి పెద్ద దిక్కు లేకపోవడం కూడా తనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. తనతోపాటు ఒకరిద్దరు ఎమ్మెల్యేలను టీడీపీలోకి తీసుకువెళ్లి.. ఆ పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా చక్రం తిప్పాలని భావిస్తున్నారట మల్లన్న. ప్రస్తుతం బీజేపీ-టీడీపీ మధ్య పొత్తు ఉండటం, కేంద్రంలో టీడీపీ కీలకంగా మారడంతో తాను టీడీపీలో ఉంటే తనకు ఇండైరెక్ట్‌గా బీజేపీ మద్దతు ఉంటుందని భావిస్తున్నారు మల్లన్న. అదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య సత్సంబంధాలు ఉండటంతో%ౌ% తెలంగాణ ప్రభుత్వం తన వైపు చూసే అవకాశమే ఉండదని ప్లాన్ చేస్తున్నారట మల్లన్న%ౌ%తెలంగాణలోనూ తన అస్థిత్వాన్ని కాపాడుకోవాలని చూస్తున్న టీడీపీ%ౌ% మల్లారెడ్డి వంటివారు చేరతామంటే కాదనడనే ధీమాలో మల్లన ఉన్నారని తెలుస్తోంది. దీంతో తన మదిలోని ఆలోచనను సన్నిహితులతో పంచుకున్నారట.. ఇక టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తన ప్రతిపాదనను తీసుకెళ్లేందుకు అడుగులు వేస్తున్నారని సమాచారం. టీడీపీలో చేరితే ప్రస్తుతానికి తనకు ఉన్న ముప్పు నుంచి తప్పించుకోవచ్చని..



నాలుగున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లోనూ బీజేపీతో అలయెన్స్‌తో రాజకీయంగా చక్రం తిప్పవచ్చనే అంచనాలో ఉన్నారట మల్లన్న.టీడీపీ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి.. మళ్లీ టీడీపీ గూటికే వెళతారనే ప్రచారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. వాస్తవానికి సీఎం రేవంత్‌రెడ్డికి, మల్లారెడ్డికి టీడీపీలో ఉన్నప్పుడే విభేదాలు మొదలయ్యాయి. అప్పటి విబేధాలను ఇప్పుడు పరిష్కరించుకునేందుకు అదే టీడీపీని వాడుకోవాలని మల్లారెడ్డి చూడటం ఆసక్తికరంగా మారింది. ఇక బీజేపీ కూడా టీడీపీ మిత్రపక్షం కావడం వల్ల భవిష్యత్‌లో ఎలాంటి రాజకీయ మార్పులు జరిగినా తాను సేఫ్ జోన్‌లో ఉంటారనే ఆలోచనతోనే టీడీపీయే బెస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలని మల్లారెడ్డి ఆలోచిస్తున్నారని అంటున్నారు. మొత్తానికి మాస్ మల్లన్న పొలిటికల్ యాక్షన్‌పై తెలంగాణలో హాట్ డిబేట్ జరుగుతోంది.

## ఆర్అండ్ఆర్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులతో ఆర్డీవో సమావేశం



**మంథని, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

లద్నాపూర్ గ్రామా ఆర్అండ్ఆర్ కమిటీ సభ్యులు మరియు సింగరేణి అధికారులతో ఆర్అండ్ఆర్ అధికారి,మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమా నాయక్ శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. లద్నాపూర్ గ్రామానికి సంబంధించిన సమస్యల పై మంథని పట్టణంలోని మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయములో రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమా నాయక్ అధ్యక్షతన సమావేశము నిర్వహించి పలు అంశాలను చర్చించారు.లద్నాపూర్ గ్రామములో గల పోచమ్మ దేవాలయము తరలించుటకు నిర్ణయం తీసుకున్నారు. పన్నూరు, రత్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీ పరిధిలో మౌళిక వసతులు ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. లద్నాపూర్ గ్రామము బ్లాస్టింగ్ ప్రభావిత ప్రాంతము పరిధిలో ఉన్నందున నిర్వాసితులు వారి యొక్క ఇండ్లను ఖాళీ చేయు విషయములో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశములో ఆర్జీ 3 సింగరేణి అధికారులు ఎస్ ఓ జి. రఘుపతి,ఈ. లక్ష్మినారాయణ,కే. రాజేందర్,కే ఐలయ్య, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆషాఢ మాస గోరింటాకు మహోత్సవం




**మంథని, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

కాకతీయ పాఠశాల మంథనిలో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం గోరింటాకు మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాసురేష్ రెడ్డి హాజరై గోరింటాకు యొక్క విశిష్టతను పిల్లలకు తెలిపారు. అనంతరం పిల్లలకు గోరింటాకు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గోరింటాకు వల్ల చర్మ రోగాలు చాలా వరకు నిర్మూలించవచ్చని, ఆడపిల్లలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల వారి ఇంట్లో శుభాలు జరుగుతాయని చెప్పారు. అదేవిధంగా గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని , దీన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాసురేష్ రెడ్డి ని , వైస్ చైర్ పర్సన్ శ్రీపతి బానయ్య ని, కౌన్సిలర్ వి. కే.రవి ని మరియు కార్పెంటర్ అసోసియేషన్ సెక్రటరీ సమ్మయ్య ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి మరియు పావని లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలి

**తెలుగు సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య**

**కౌతాళం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

మండలము నందు ఎంపీడీవో కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయంలో మరియు రక్షక భటుల నిలయం కార్యాలయాలను సందర్శించడం జరిగినది ప్రభుత్వము అందిస్తున్న ప్రతి పథకం ప్రజలకు అందించే బాధ్యత మన అందరిపై ఉందని,వర్ష కాలం అనుగుణంగా పారిశు ధ్యము,మంచినీటి సరఫరాపై దృష్టి సాధించాలని,పూర్తిగా అవినీతిని అంతం చెయ్యాలని గ్రామల వీధి బల్బులు, విద్యుత్ స్తంభాలు మరియు సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించాలని సూచిస్తూ,డీలర్లకు తక్కువ కిలో కూడిన బియ్యం వస్తుందని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని మరియు మండలము నందు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసు వారిని కోరడం జరిగినది.ఈ కార్యక్రమములో కూటమి పార్టీ నాయకులు నరసింహ మూర్తి స్వామి,సతీష్ నాయుడు,చిన్న సిద్దయ్య,లక్కే గోవిందు,ముకన్న,చిరు,కృష్ణ,అమ్మ వాలి,నాభి,బద్రి,గురు,నాగరాజు,షేక్,రమేష్, లింగేష్,భీమా,తయన్న, మొదలగు తెలుగు యువత జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## బియ్యం అక్రమ నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు

**- పోర్టులో అక్రమాల నిరోధానికి చెక్ పోస్టు**

**215 కోట్ల విలువైన 51వేల 427 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్**

**- కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి**

**కాకినాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

పేదల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం రిసైక్లింగ్ ద్వారా అక్రమ మార్గాలకు తరలిపోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా, తనిఖీలను నిరంతరం కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ వివేకానంద-పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రజా పంపిణీకి నిర్ధేశించిన బియ్యం రిసైక్లింగ్, ఎగుమతులపై గత 15 రోజులుగా జిల్లాలో నిర్వహిస్తున్న రైస్ మిల్లులు, గొడౌన్లపై జరిపిన దాడులు, నిల్వల జప్తు, అక్రమ కార్యకలాపాల నిరోధానికి చేపడుతున్న కార్యాచరణ, వ్యవస్థలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మాట్లాడుతూ పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ గురించి అందిన సమాచారాల ఆధారంగా గడచిన 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 119 రైస్ మిల్లులు, 76 పెద్ద గొడౌన్లను జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రతీ మిల్లుకు సంబంధించిన బియ్యం నిల్వలు, సియంఆర్ డేటాలను తనిఖీ చేసి అనుమానిత అక్రమ నిల్వల శాంపిళ్లను సేకరించి లాబొరేటరీ పరీక్షలకు పంపామని తెలిపారు. మొత్తం 215 కోట్ల రూపాయల విలువైన 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసామని, ఇందులో 12,184 మెట్రిక్ టన్నుల బియ్యం లాబ్ పరీక్షలలో రిసైకిల్డ్ బియ్యంగా నిర్ధారణ అయిందని, మరో 11 వేల టన్నుల బియ్యం నిల్వలకు సంబంధించి పరీక్షా నివేదికలు రావలసి ఉందన్నారు. నిల్వల తనిఖీతో బాటు, ప్రజాపంపిణీ బియ్యం పౌష్టికతను పెంచేందుకు కలుపుతున్న కెర్నెల్స్ వల్ల రిసైక్లింగ్ బియ్యాన్ని పరీక్షలలో సులువుగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. నిర్ధారణ జరిగిన అక్రమ బియ్యం నిల్వలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసామని హెచ్చరించారు. పాలిష్ చేసిన పిడిఎస్ బియ్యం విదేశాలకు ఎగుమతి యాంకరేజి పోర్టు ద్వారానే జరుగుతున్నట్లు గుర్తించామని ఈ అక్రమ కార్యకలాపాల నిరోధానికి పోర్టు, కస్టమ్స్, పోలీస్, పౌరసరఫరాల తదితర వంటి 8 శాఖల సమన్వయంతో ప్రత్యేక తనిఖీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పోర్టుకు చేరుకునే ప్రధాన రహదారులు, పోర్టు లోపల పిడిఎస్ రిసైక్లింగ్ బియ్యాన్ని గుర్తించేందుకు తగు శిక్షణ కల్పించిన అధికారులు, సిబ్బందితో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. రేషన్ కార్డుదారులందరూ బియ్యాన్ని తీసుకోవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి, తుని వంటి 13చోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసామని తెలియజేసారు. ఈ కౌంటర్ల ద్వారా కందిపప్పును కేజీ 160 రూపాయలకు, స్టీమ్డ్ రైస్ 49 రూపాయలకు, రా రైస్ 48 రూపాయలకు విక్రయిస్తున్నామన్నారు. అలాగే పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు డిమాండు, సరఫరా అంశాలను నిత్యం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు గైకొంటున్నామని జేసీ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్ఒ ఎంవీ ప్రసాద్, సివిల్ సప్లయ్స్ డీఎం ఎం బాల సరస్వతి, సమాచార శాఖ డిడి డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తనపై కస్టోడియల్ టార్చర్ పై రఘురామకృష్ణరాజు ఫిర్యాదు..

**మాజీ సీఎం జగన్‌పై కేసు నమోదు**

**మాజీ ఎంపి, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదుపై గుంటూరు జిల్లా నగరంపాలెం పీఎస్ లో కేసు నమోదు అయింది.**

**ఏ-3గా జగన్ పేరును పేర్కొన్న పోలీసులు**

**ఏ౦1గా సునీల్, ఏ-2గా సీతారామాంజనేయులు**

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**



మాజీ సీఎం జగన్ పై కేసు నమోదయింది. ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ పెట్టిన ఘటనలో ఈ కేసును నమోదు చేశారు. సెక్షన్ 120బీ, 166, 167, 197, 307, 326, 465, 508 (34) కింద కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గుంటూరు జిల్లా నగరంపాలెం పీఎస్ లో కేసు నమోదయింది. కస్టడీ సమయంలో తనపై హత్యాయత్నం చేశారని రఘురాజు తన పిటిషన్ లో ఆరోపించారు. ఈ కేసులో జగన్ ను ఏ3గా పోలీసులు పేర్కొన్నారు. ఏ1గా సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్, ఏ2గా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు, ఏ4గా విజయపాల్, ఏ5గా డాక్టర్ ప్రభావతిలను చేర్చారు. వీరితో పాటు మరికొందరి పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. 2021 మే 14న జరిగిన ఘటనపై నిన్న రఘురామరాజు ఫిర్యాదు చేశారు. జగన్ ఒత్తిడి మేరకే తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన పేర్కొన్నారు. కస్టడీలో తనను హింసించారని... తనకు బైపాస్ సర్జరీ జరిగిందని చెప్పినప్పటికీ, తన ఛాతీపై కూర్చొని తనను చంపడానికి యత్నించారని తెలిపారు. ఫోన్ పాస్ వర్డ్ చెప్పాలని ఇష్టం వచ్చినట్టు కొట్టారని చెప్పారు. తనకు చికిత్స చేసిన జీజీహెచ్ డాక్టర్ ప్రభావతిపై కూడా ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసుల ఒత్తిడితో తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇచ్చారని ఆరోపించారు. జగన్ ను విమర్శిస్తే చంపుతామని సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్ బెదిరించారని చెప్పారు.

# 23 నుంచి 'పొలం పిలుస్తోంది'





**వారానికి రెండురోజులు కార్యక్రమం**
**ఇక రైతులు భరోసాగా ఉంటారు**
**బాధ్యతలు స్వీకరించిన మంత్రి అచ్చన్నాయుడు**

**అమరావతి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 23 నుంచి 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా 'పొలం పిలుస్తోంది ' కార్యక్రమం అమలు దస్త్రంపై తొలి సంతకం చేశారు. ప్రతి మంగళవారం, బుధవారం వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు వెళ్లి నూతన పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులు, పంటల మార్పిడి, ఎరువుల వాడకం తదితర వాటిని వివరించి రైతులకు అవగాహన కల్పిస్తామని వివరించారు. వైసీపీ హయాంలో రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వెల్లడించారు. వ్యవసాయ రంగం కుదేళయ్యిందని ఆరోపించారు. రైతులు ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మంత్రిగా అచ్చెన్నాయుడు నేడు ఏపీ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖామంత్రిగా నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 62శాతం మంది 3.02 కోట్ల మంది వ్యవసాయం, వ్యవసాయ అనుభంద రంగాలపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలెప్మెంట్, మత్స్య శాఖలను తనకు చంద్రబాబు నాయుడు అప్పగించారని అన్నారు. ఈ రంగాన్ని ఏ ప్రభుత్వమైన అత్యంత ప్రాధాన్యమైనదిగా తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 2019 నుంచి 2024 వరకూ ఈ రాష్ట్రాన్ని పాలించిన జగన్ రెడ్డి ఈ శాఖకు తాళం వేశారని అన్నారు. వ్యవసాయంలో అత్యంత ప్రాధాన్యం కలిగింది భూమి కాబట్టి భూసారాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు పరీక్ష చేయలేదని చెప్పారు. గడచిన ఐదేళ్లలో ఒక్క భూసార పరీక్ష కూడా చేయలేదని చెప్పారు. విత్తనాలు, ఎరువులు లేవు, పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదని అన్నారు. పంట అమ్ముకుంటే ఐదారు మాసాలకు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలోని ప్రతి రైతు ధైర్యంగా ఉంటారని అన్నారు. ఏ రైతుకు ఏ సమస్య ఉన్నా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని కోరారు. సాధ్యమైనంత వరకూ ఆ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. 2014 నుంచి 2019 వరకూ వ్యవసాయ అనుభంద రంగాలకు ఎలాంటి కార్యక్రమాలు చేశారో అవన్ని మళ్లీ పునప్రారంభించామని అన్నారు. అందులో భాగంగానే మూడు డిపార్ట్‌మెంట్లలో 6 ఫైళ్లపై సంతకం చేశానని వివరించారు. వ్యవసాయ శాఖలో మొదటిది పొలం పిలుస్తోంది... ఈ కార్యక్రమాన్ని 23 వ తేదీన రాష్ట్రం మొత్తం మీద ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం, బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ అధికారులు, ప్రజాప్రతినిధులు పొలాల దగ్గరకు వెళ్లి రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కోరారు. ఖరీఫ్, రబీలో నాలుగు మాసాల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండోసంతకం రైతుకు వ్యక్తిగత యాంత్రీకరణ పరికరాలు అందిచడంపై చేశామని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో యాంత్రీకరణ అనేమాటే ఈ రాష్ట్రంలో వినింపిచలేదని చెప్పారు. గతంలో టీడీపీ హయాంలో 3.24 లక్షల మంది రైతులకు రూ.988 కోట్లు ఖర్చు పెట్టి వ్యక్తిగతంగా సబ్సిడీపై యాంత్రీకరణను ప్రోత్సహించామని చెప్పారు. ఈ ఐదేళ్లలో చివరకు కొడవలి పిడి కూడా ఇవ్వలేదని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## చెత్త నుంచి సంపద.. పిఠాపురంలో ప్రాజెక్ట్




**కాకినాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

చెత్త నుంచి కూడా సంపద సృష్టించి ఆదాయం పెంచుకునేలా మార్గాలు అన్వేషించే లక్ష్యంతో సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. తాడేపల్లిలోని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆ శాఖపై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. తొలిసారి కార్యాలయానికి వచ్చిన ఆయనకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ సందర్శించారు. అనంతరం ఎస్-ఎల్ఆర్ఎం వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు.. భీమవరం, పిఠాపురం, గొల్లప్రోలులో ఈ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నట్లు వివరించారు. డ్రైనేజ్ టు డైమండ్ అనే కాన్సెప్ట్‌తో ఈ ప్రాజెక్టును రూపొందించారని ఎల్ఎల్ఆర్ఎం రిసోర్స్ ప్రతినిధి శ్రీనివాసన్ పేర్కొన్నారు. 12 గంటల్లో చెత్తను కలెక్ట్ చేయగలిగితే అది సంపదే అవతుందని.. పనికి రాని చెత్త వేరే అవసరాలకు సంపదగా మారుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో తొలిసారిగా ఎస్-ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్ చేపడతున్నామని.. శ్రీనివాసన్ గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నారని చెప్పారు. ప్రజలు సైతం ఈ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీనిపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్‌ను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. చెత్తను రీసైక్లింగ్ చేసి పంచాయతీలు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. 'పంట కాల్వ కనిపిస్తే కొందరు డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. వేస్ట్ మేనేజ్మెంట్, పరిశుభ్రత ప్రజలు బాధ్యతగా తీసుకోవాలి. పంచభూతాల్లో నీరు ఉంది. నీటిని మనం పూజలకు ఉపయోగిస్తాం. అలాంటి జలాన్ని కాలుష్యం కాకుండా కాపాడుకోవాలి. ప్రస్తుతం పర్యావరణానికి అతి పెద్ద సమస్య ప్లాస్టిక్. ప్లాస్టిక్, చెత్తా చెదారంతో ఇబ్బందులు వస్తున్నాయి. మనం గోవులను పూజిస్తాం. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల ఆవులు చనిపోవడం బాధాకరం. ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టులో ఈ ఇబ్బందులు తొలుగుతాయి. ఈ ప్రాజెక్టును మా కార్యాలయంలో.. మా పార్టీ ఆఫీసులో ప్రారంభిస్తాం. ఈ ప్రాజెక్టును అమలు చేయగలిగితే పంచాయతీలు, మున్సిపాల్టీలకు ఆదాయం వస్తుంది.' అని పవన్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఎల్ఆర్ఎం ప్రాజెక్టును అమలు చేస్తే రూరల్ ప్రాంతంలో ఏడాదికి రూ.2,600 కోట్ల ఆదాయం వస్తుందని పవన్ తెలిపారు. 2.45 లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. ఇప్పటివరకూ చిన్న చిన్న గ్రామాల్లోనే మాత్రమే అమలు చేసిన ఈ ప్రాజెక్టును మరింత విస్తృతం చేయాలని సూచించారు. 'గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలను నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు నిధులు లేవు. పూర్తిగా ప్రక్షాళన చేపట్టి స్వయం సమృద్ధి ఉండేలా పంచాయతీలను రూపొందించాల్సి ఉంటుంది. భీమవరం డంపింగ్ యార్డ్ విషయంలోనూ ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్ట్ అమలు చేస్తున్నాం. చెత్తలో కూడా ఐశ్వర్యం ఉంది అని చెప్పడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం' అని వివరించారుజనసేన ఎంపీలకు గురువారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంపై దృష్టి సారించాలని నిర్దేశించారు. ప్రతి నెలా ఒక రోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు సైతం ఈ నిబంధన పాటించాలని సూచించారు. అలాగే, తనను కలిసేందుకు వచ్చిన వారు బొకేలు తీసుకు రావొద్దని.. కూరగాయలు, పండ్లు తీసుకురావాలని సూచించారు. కళ్లకు ఇంపుగా కనిపించేవి కాదని.. పది మంది కడుపు నింపేవి, పేదలకు ఉపయోగపడేవి ఇస్తే బాగుంటుందని పేర్కొన్నారు. అలా వచ్చిన పండ్లు, కూరగాయలను అనాథ శరణాలయాలకు పంపిస్తానని స్పష్టం చేశారు.

## వైసీపీకి వైఎస్సార్సీపి కి సంబంధం లేదు

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితాంతం కాంగ్రెస్ లోనే ఉన్నారని ఆయనకు వైఎస్ఆర్‌సీపీకి సంబంధం లేదని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రకటించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం నెల రోజుల పాలనపై విజయవాడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహాలపై ఏపీలో దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ ఉమ్మడి ఏపీ నాయకుడిగా రెండు సార్లు గెలిచారన్నారు. అలాంటి వ్యక్తి విగ్రహాలను టీడీపీ గూండాలు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. వైసిపి కక్ష పూరిత చర్యలు చేసి ఉండొచ్చు . .మేము కాదనడం లేదు..కానీ వైఎస్ఆర్ ను దానికి బాద్యుడి నీ చేస్తే ఎలా అని షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సీపీకి వైసీపీకి సంబంధం లేదన్నారు. %ంతీ% కాంగ్రెస్‌అంటే యువజన శ్రామిక రైతు పార్టీ ..వైఎస్ రాజశేఖర రెడ్డి పార్టీ కాదు... ఆయన కూ వైసిపి కూ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. %హా=జూ%లో వైఎస్ఆర్ అంటే చాలా మంది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనుకుంటారు.కానీ యువజన, శ్రమిక, రైతు కాంగ్రెస్ పార్టీ. ఈ అంశంపై గతంలో ఈసీకి కూడా ఫిర్యాదులు అందాయి. షార్ట్ కట్‌లో వైఎస్ఆర్ అని పిలుస్తూండటం వల్ల .. తన పార్టీకి ఇబ్బంది అని మరో పార్టీ నేతలు పిటిషన్ వేశారు. దీంతో వైసీపీ నాయకులు తమ లెటర్ ప్యాడ్లపై యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అని రాయడం ప్రారంభించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తమ పార్టీకి మూల పురుషుడిగా పేర్కొంటూ వైసీపీ నేతలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ఆయనే వైసీపీని స్థాపించినట్లుగా ప్రచారం చేస్తూంటారు. అయితే వైఎస్ చనిపోయేవరకూ కాంగ్రెస్ పార్టీలో సీఎంగా ఉన్నారు. మొదట్లో జగన్, షర్మిల కలిసే ఉన్నప్పుడు వివాదం రాలేదు కానీ షర్మిల ఇప్పుడు ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వం తమదేనని అంటున్నారు. వైఎస్ పూర్తిగా కాంగ్రెస్ పార్టీ వాది అని గుర్తు చేస్తున్నారు. ఇటీవల వైఎస్ 75వ జయంతిని కూడా ఘనంగా నిర్వహించారు. సందర్భం వచ్చినప్పుడల్లా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత అని.. వైసీపీకి సంబంధం లేదని పదే పదే గుర్తు చేస్తూ ఉంటారు. వైఎస్ విగ్రహాలపై మరోసారి దాడి చేస్తే తానే స్వయంగా అలాంటి చోటికి ధర్నా చేస్తానని షర్మిల హెచ్చరించారు. ఇలాంటి కక్ష పూరిత రాజకీయాల వల్లే వైసీపీ భూస్థాపితం అయ్యిందనీ టీడీపీ గుర్తు పెట్టుకోవాలని ప్రెస్‌మీట్‌లో సలహా ఇచ్చారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 లో మహిళలకు ఫ్రీ బస్ వాగ్దానం పై ఇంకా ఉలుకూ పలుకూ లేదు.. ఇది మంచి పథకం కాబట్టే తెలంగాణ కర్ణాటక ల్లో అమలవుతోందన్నారు. తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన నెల లోపే..కర్ణాటక లో మూడో వారం లోపే ఈ పథకాన్ని కాంగ్రెస్ అమలు చేసిందని.. ఈ చిన్న పథకాన్ని అమలు చేయడానికి చంద్రబాబు కు ఇంత టైం ఎందుకు పడుతుందో నాకు అర్థం కావడం లేదన్నారు. తల్లికి వందనం వాగ్దానం అందరి పిల్లలకూ అన్నారు..కానీ జీవో లో మాత్రం ప్రతీ తల్లికీ 15000 అన్నారని.. ప్రతీ తల్లి కే 15000 ఇస్తారా.. ప్రతీ బిడ్డ కూ 15000 ఇస్తారా... చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలని కోరారు.

## భారీగా పట్టుబడుతున్న డ్రంకన్ అండ్ డ్రైవ్

**హైదరాబాద్,జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదు. జైలు శిక్ష వేసినా తగ్గడం లేదు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. బుర్రకి ఎక్కించుకోవడం లేదు. ఇప్పుడు చెప్పేది మందుబాబుల గురించి. పీకల వరకూ తాగడం.. అదే కిక్కుతో వాహనాలు నడపడం హైదరాబాద్‌లో కామన్ అయిపోయింది. ప్రమాదాలు జరుగుతున్నాయని మీడియాలో ఎన్ని వార్తలు వస్తున్నా.. భయం, భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. జూలై 1నుంచి జూలై 10 వరకు.. అంటే జస్ట్ పది రోజుల వ్యవధిలో సిటీ వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పెద్ద సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 1,614 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి కేసుల్లో కోర్టువరకూ వెళ్లి ఛార్జ్ షీట్లు దాఖలైనవి 992 ఉన్నాయి. వీరిలో 55 మందికి 15 రోజుల జైలు శిక్ష వేశారు న్యాయమూర్తులు. ఎనిమిది మంది డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేశారు. కాగా తాగి వెహికల్స్ నడిపిన మందుబాబుల నుంచి 21 లక్షల 36 వేల రూపాయల ఫైన్ వసూలు చేశారు పోలీసులు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికే వాహనాల్లో ఎక్కువగా బైక్స్ ఉంటున్నాయని పోలీసులు చెబుతున్నారు. అదే పనిగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 2 సార్లకు మించి దొరికితే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామని.. పోలీసుల వార్నింగ్ ఇస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల.. అమాయకులు ప్రాణాలు పోతున్నాయని. ఇలాంటివారిని అస్సలు ఉపేక్షించేది లేదన్నారు పోలీసులు. మరోవైపు రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు.. అలాంటివారిపై కేసులు బుక్ చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే.. ఇంతకు ముందులా ఫైన్స్ వేసి వదిలేయడం ఉండదని.. కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## తిరుమలలో విషాదం

**చెట్టు కొమ్మ పడి యువతికి గాయాలు**

**తిరుమల, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తిరుమల కొండపై ఓ భక్తురాలిపై చెట్టు ఆకస్మాత్తుగా విరిగిపడింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుమల కొండపై ఉన్న జాపాలి హనుమాన్ ఆలయానికి ఆంజనేయ స్వామి దర్శనం కోసం నడుచుకుంటూ ఓ యువతి వెళ్తోంది. అయితే ఒక్కసారిగా సదరు యువతిపై భారీ చెట్టుకొమ్మ విరిగిపడింది. దాంతో యువతి తల, వెన్నుముకకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం యువతికి చికిత్స అందిస్తున్నారు.

## ఐటీ పేయర్స్‌కు నో రుణమాఫీ

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఆగస్టు 15లోగా ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల రుణాలు మాఫీ చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం..అందుకు తగ్గట్లుగా లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. పేద రైతులెవ్వరూ నష్టపోకూడదంటూనే...అనర్హులకు సైతం ఒక్కపైసా ముట్టచెప్పకూడదని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను గట్టిగానే హెచ్చరించారు. దీంతో రైతు రుణమాఫీమార్గదర్శకాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆదాయపన్ను చెల్లింపుదారులను రాజకీయ నేతలను, ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఐటీ రిటర్న్ దాఖలు చేసే రైతులు, చిరు ఉద్యోగులను మాత్రం ఇందులో నుంచి మినహాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.రైతు రుణమాఫీకి అర్హత పొందే లబ్ధిదారుల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు...పకడ్బందీగా మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. దీని ప్రకారం అసలు రాష్ట్రంలో ఐటీ కడుతున్న వారు ఎంతమంది..? పన్ను కట్టకపోయినా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేస్తున్న వారు ఎంతమంది..? అనే వివరాలను కేంద్రం నుంచి తెప్పించుకున్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ పథకంలోనూ ఐటీ చెల్లింపుదారులు, రాజకీయ నేతలను మినహాయించారు. ఈక్రమంలోనే పన్ను చెల్లించేవారిని రుణమాఫీ నుంచి మినహాయించే అవకాశం ఉంది. అయితే పిల్లల చదువుకోసం, ఇంటి నిర్మాణం కోసం రుణాలు తీసుకున్న కొందరు రైతులు...పన్నులు చెల్లించకున్నా ఐటీ రిటర్నులు దాఖలు చేస్తున్నారు. ఇలాంటి వారికి రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పీఎం-కిసాన్ పథకం మార్గదర్శకాలనే దాదాపు రైతురుణమాఫీకి వర్తింపజేసే ఆలోచనలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ ఎక్కువ జీతం తీసుకునేవారిని మినహాయించి...చిరుద్యోగులకు మాత్రం రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే గత ప్రభుత్వాలు అందరికీ రుణమాఫీ వర్తింపజేయడం వల్ల ప్రజాధనం వృధాకావడమే గాక...ప్రభుత్వంపైనా భారం పడింది. అందుకే ఈసారి బడాబాబులకు , రాజకీయ నేతలను మినహాయించడం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు మరింత న్యాయం చేయాలని రేవంత్‌రెడ్డిప్రభుత్వం భావిస్తోంది. రెండు రోజుల్లో ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రైతురుణమాఫీ (అమలకు ఆగస్టు 15 డెడ్‌లైన్‌గా పెట్టుకుంది. రెండు, మూడురోజుల్లో మార్గదర్శకాలతో కూడిన జీవో విడుదల కానుంది. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రైతుల నుంచి స్వీకరించనున్నారు. రైతు రుణాలు మాఫీకి దాదాపు 31వేల కోట్లు అవసరం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంత నిధులు సేకరించిన ప్రభుత్వం..ఈనెల రోజుల్లోనే మిగిలిన నిధులను సమకూర్చుకోనుంది. అటు లబ్ధిదారుల ఎంపికపైనా బ్యాంకులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. రేషన్‌కార్డు, సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రైతుల గుర్తింపు జరుగుతోంది. ఆధారాకార్డుల ద్వారా నెంబర్లు సరిచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికలహామీలో రైతురుణాలమాఫీ అంశం అత్యంత కీలకమైనది.అధికారంలోకి వచ్చిన అర్హులైన లబ్ధిదారులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణాలు మాఫీ చేయనున్నట్లు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. రుణమాఫీ అంశం గత ఎన్నికల్లో కీలకంగా మారింది.ఒకరకంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎంతో ఉపయోగకరమైన ఈ హామీని అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా వెనకాడేది లేదని తేల్చి చెప్పారు. ఆగస్టు 15 కల్లా రైతుల రుణాలు మాఫీ చేస్తానంటూ డెడ్‌లైన్ విధించారు.

## అర్ధాంతరంగా బస్సును ఆపేశారు

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి వద్ద జాతీయ రహదారిపై ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఆగిపోయింది. 36 మంది ప్రయాణికులతో వైజాగ్ నుండి హైదరాబాద్ వెళుతుండగా అర్ధరాత్రి 2 గంటలకు ఎలిగన్స్ ట్రావెల్ బస్సు ఆగిపోయింది. ఏమైందో చెప్పకుండా బస్సు వదిలి డ్రైవర్, క్లినర్ వెళ్లిపోయారు. ప్రయాణికులు అర్ధరాత్రి 2 గంటల నుండి చిన్న పిల్లలతో నడి రోడ్డుపై పడిగాపులు కాస్తున్నారు. మీడబ్బులు మీకు ఇస్తాము వెళ్ళండి అని నిర్లక్ష్యపు సుమాధానం ఎలిగన్స్ ట్రావెల్స్ యాజమాన్యం చెబుతుందని ప్రయాణికులు ఆరోపించారు. వారిలో ఓ మహిళ 11 గంటలకు ఉద్యోగం కోసం సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉంది. ఇప్పుడు నా పరిస్థితి ఏమిటి అని ఆమె ఆందోళన. దిక్కుతోచని స్థితిలో వీరవల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఘటనా స్థలానికి చేరుకున్న వీరవల్లి పోలీసులు, డ్రైవర్, క్లినర్ లను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసును ఛేదించిన పోలీసులు

**రామచంద్రాపురం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో ఈనెల 5వ తారీఖున అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసును రామచంద్రపురం పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేసారు. డీఎస్పీ మాట్లాడుతూ సంఘటన స్థలం పరిసర ప్రాంతాలల్లో మద్యం సేవించిన 6 గురు వ్యక్తులు ఇక్కడ విగ్రహాన్ని పాడు చేస్తే వేరే చోట పెట్టుకుంటారని పథకం వేసి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడిన ఎవర్ని ఉపేక్షించేది లేదని డీఎస్పీ రామకృష్ణ తెలిపారు.త్వరితగతిన ఈ కేసును చేదించిన రామచంద్రపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరరాజు, రామచంద్రపురం ఎస్సై సురేష్ బాబు,ద్రాక్షారామం ఎ.స్.ఐ. సురేంద్ర,పామర్రు ఎస్సై జానీ భాష,మండపేట ఏ.ఎస్సై చైతన్య లను జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ అభినందించారు..

## చీటీల పేరుతో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి టోకరా

- **చీటీల డబ్బులతో పరారీ**

**గుత్తి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

అనంతపురం జిల్లా, గుత్తి ఆర్ఎస్ లో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి చిటీల పేరుతో టోకరా వేశాడు. - సుమారు కోటి రూపాయలతో పరారయ్యాడు. గుత్తి ఆర్ ఎస్ బండిమోటు వీధిలో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అత్తరు హుస్సేన్ నివాసం ఉంటున్నాడు. ప్రతి నెల ప్రైవేట్ చీటీలు వేస్తుంటాడు. చీటీలు పాడుకున్నాక నగదు ఇవ్వకుండా ఇంటికి తాళం వేసి కనిపించకుండా పోయాడు. - చీటీలు వేసిన బాధితులు లబోదిబోమంటూ గుత్తి పోలీసులను ఆశ్రయించారు. సుమారు 40 మంది బాధితులు రిటైర్డ్ రైల్వే ఉద్యోగి వద్ద చీటీలు వేశామని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ అవసరాల కోసం చీటీలు వేస్తే చీటీ డబ్బులు ఇవ్వకుండా పరారయ్యారని బాధితులు కన్నీరు అయ్యారు. నిందితుడిని పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## బందరు యూనిమోని ముందు అందోళన

**మచిలీపట్నం, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

తాకట్టు పెట్టిన బంగారం మాయం కావటంతో మచిలీపట్నం రైతు బజారు ఎదురుగా ఉన్న యూనిమోని సంస్థకు వినియోగదారులు తాళాలు వేసి ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.వివరాల్లోకి వెళితే పోతురాజు అనే వ్యక్తి గత ఐదేళ్ల క్రితం అర కేజీ బంగారం తాకట్టు పెట్టి రూ.10లక్షలు రుణం తీసుకున్నాడు.తాకట్టు పెట్టిన పది రోజుల్లోనే బంగారం విడిపించుకునేందుకు వెళ్లగా బ్యాంక్ లో పని చేసే ఓ ఉద్యోగి బంగారాన్ని చోరీ చేశాడని, కేసు పెట్టామని బ్యాంక్ అధికారులు తెలిపారు.ఐదేళ్లు అవుతున్నా తన బంగారం ఇవ్వకపోవడంతో ఆగ్రహానికి గురైన పోతురాజు జనసేన నేతలతో కలిసి బ్యాంక్ వద్ద ఆందోళనకు దిగారు. తనకు న్యాయం చేయాలంటూ బ్యాంక్ కు తాళాలు వేసి ఆందోళన చేపట్టాడు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు వలస కార్మికులు అక్కడికక్కడే మృతి**

**తిరుపతి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

బుచ్చినాయుడు కండ్రిగ మండలం పార్లపల్లి సమీపంలో కార్ మరియు బైక్ ఢీకొని బైక్ లో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వలస కార్మికులు ఆలతూరు సమీపంలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్నట్లు సమాచారం. కాళహస్తికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుందని సమాచారం

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## అమ్మవారి ఆలయాలకు చెక్కుల పంపిణీ

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

బోనాల పండుగ సందర్భంగా మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని అమ్మవారి ఆలయాలకు ఎం ల్ సి షాబీర్ అలీ,మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల,సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి మరియు ఎండోమెంట్ అధికారులతో ఆలయ కమిటీ నిర్వాహకులకు చెక్కులను అందజేశారు. బొగ్గులకుంట లోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 96 అమ్మవారి ఆలయాలకు ఎమ్మెల్యే బలాల రూ.4కోట్ల విలువ గలా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బోనాల పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.మలక్ పేట నియోజక వర్గ ప్రజలంత భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పనులను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్



**మంథని, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

మంథని మున్సిపాలిటీలో పలు పనులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ శుక్రవారం పర్యవేక్షించారు. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తో కలసి పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు శ్రీపాద కాలనీలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రజలతో కాసేపు ముచ్చటించి పలు విషయాలను సేకరించారు. పారిశుద్ధ్య నిర్వహణ గురించి స్థానిక కౌన్సిలర్ గుండా విజయలక్ష్మి పాపారావు ని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా మున్సిపల్ పరిధి లోని డంపింగ్ యార్డ్ ని పరిశీలించి పాత డంప్ యార్డ్ ని మట్టి తో చదును చేసి చికెన్ వ్యర్థాలను ప్రత్యేకంగా డంప్ చేయాలి అని ఆదేశాలు జారి చేశారు. కొత్త డంప్ యార్డ్ కోసం ఎక్లాస్పూర్ గ్రామ శివారు లోని ప్రభుత్వ స్థలాన్ని, రచ్చపల్లి లోనీ ప్రభుత్వ స్థలాన్ని ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, వార్డు కౌన్సిలర్ వికె రవి తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష**

**జయశంకర్ భూపాలపల్లి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలని వీరపూర్ చెరువు, మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీర సాగర్ పంపు హౌస్ లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై మాసం చివరి కల్ల నీటిని ఎత్తి పోయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్ హౌస్ ముంపునకు గురికాకుండా చేపట్టిన రక్షణ చర్యల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, బీర సాగర్ పంప్ హౌస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి అయ్యాయని, గారేపల్లి పంప్ హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు కావలసిన ట్రాన్స్ఫార్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు.రెండు పంప్ హౌస్ ల అప్రోచ్ కెనాళ్లు, ప్రధాన కాల్వలు పూర్తిచేయాలని తెలిపారు. మల్హార్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు, గారేపల్లి పంప్ హౌస్ నుంచి ఆదివారం పేటచెరువు వరకు పైపులైను నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఈ సీజన్ లో మొదటి విడత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్చూర్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మహ దేవపూర్, కాటారం తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

**విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ఆవరణలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్ర చేయాలి.. డిజిటల్ బోధన తరగతులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**



విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి యూనిఫామ్ ధరించకపోవడంతో యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు తన పుట్టినరోజని శివాజీ అనే విద్యార్థి తెలుపగా విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టివిని పరిశీలించారు. డిజిటల్ టివి ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో హెచ్ డి ఎఫ్ సి సి ఎస్ ఆర్ నిధులతో 10 టివిలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విద్యాబోధన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో మరమ్మతు పనులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభించి మూడు నెలలైనా ఎందుకు పూర్తి చేయలేకపోయారని, తక్షణమే పూర్తి చేయువిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, ఈ వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆయన సూచించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, మున్సిపల్ చట్టం ప్రకారం పరిశుభ్ర చేపించు బాధ్యత మున్సిపాలిటీదేనని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆవరణలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్ర చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను పునర్వ్యవస్థీకరించాలి

**పలు ప్రజా సంఘాలు డిమాండ్**

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించిన తెలంగాణ ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను పునర్వ్యవస్థీకరించకపోవడం పరి విమర్శలకు సావిస్తోంది. జిల్లాల విభజన సమయంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖపై అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం మూలంగా ఆ శాఖ ఇప్పటికే అలాగే ఉండిపోవడం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. జిల్లాల విభజన సమయంలో అధికారులకు ప్రజలకు పాలనపరమైన విధానాలకు అనువుగా ఉండే రీతిలో ఆయా మండలాలను ఒక యూనిట్ గా చేసి జిల్లాలో చేర్చడం జరిగింది. అయితే జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికి మారకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు. వరంగల్,వరంగల్ పోర్ట్, హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న మూడు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో మండలాల విభజన సక్రమంగా జరగకపోవడం పట్ల ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా గా ఉన్న సమయంలో ఏర్పాటైన సబ్ రిజిస్టర్ కార్యాలయాల ఏర్పాటు హేతుబద్ధంగా జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆ క్రమంలో జిల్లాలోని వివిధ సభ్యుల కార్యాలయాలలో రెండు మూడు ఆ పైన మండలాలు కలిగిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉండబడిన వరంగల్ రూరల్ వరంగల్ పోర్ట్ హనుమకొండ సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న మండలాల విభజన సహేతుకంగా, హేతుబద్ధంగా జరగలేదని దాంతో ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. జనగాం, మహబూబాబాద్, హనుమకొండ, పరకాల , నర్సంపేట తో పాటు ఇంకొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఎక్కువ మండలాలు ఉండడం కొన్నింటిలో తక్కువ మండలాలు ఉండి కార్యాలయాలను నిర్వహణ చేయడం కష్టసాధ్యంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టం లేని అధికారులు అంటున్నారు. వరంగల్ రూరల్ పరిధిలో గతంలో గీసుకొండ సంగేమ్ మండలాలు పూర్తిగా ఉండగా వరంగల్ మండలం సగం గ్రామాలతో ఉండేది. దాంతో వరంగల్ మండల ప్రజలు సుదీర్ఘకాలం హనంకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడం ఆర్థికంగా భారవతమే కాకుండా ప్రయాణానికి తీవ్రంగా ఇబ్బందులు పడవలసి వచ్చేదని ఆవేదన పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవల రిజిస్ట్రేషన్స్ స్టాంప్ ల శాఖ వరంగల్ మండలంలోని మిగిలిన గ్రామాలతో పాటు హనంకొండ మండలంలోని కొన్ని గ్రామాలను వరంగల్ రూరల్ పరిధిలోకి చేర్చారు. దీని మూలంగా వరంగల్ పోర్ట్ పరిధిలో ఉన్న ఐనవోలు మండలం పూర్తిగా హన్మకొండ సబ్ రిజిస్టర్ పరిధిలోకి వెళ్ళింది. దాని కారణంగా వరంగల్ పోర్ట్ కార్యాలయం ఒకే మండల పరిధిలో ఉండడం పట్ల పలు విమర్శలకు తావిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు.

**జిల్లాకో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి.**

జిల్లా ప్రజలకు పాలనపరమైన సౌలభ్యాన్ని అందించాలంటే ప్రతి జిల్లాకు కొత్తగా ఆర్వో ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలు ఏర్పాటు సమయంలో ఆయా మండలాలను ఒక సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా మండలాలను ఉంచకపోవటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాల విభజన ఎంత సమగ్రంగా జరిగిందో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు సైతం అంతే అసమగ్రంగా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న హెడ్ ఆఫీసును పునర్వ్యవస్థీకరించి ఆయా జిల్లాల పరిధిలో ఒక్కో హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖను పునర్వ్యవస్థీకరించి జిల్లాకు రిజిస్ట్రేషన్ హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖను విభాగాలను విభజించినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను విభజించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.అదే విదంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలను నూతనంగా ఏర్పాటు చేసి మండలాల విభజన సాహేతుకంగా జరగాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఒక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఐదు ఆరు మండలాలు ఉండటం మరో సబ్ రిజిస్టర్ పరిధిలో ఒకటి రెండు మండలాలు ఉండడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన అధికారులు వీటిపై దృష్టి సారించి మండలాన్ని ఒక యూనిట్ గా ఆయా సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకొని విభజన చేపట్టడంతో పాటుగా హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనాపరమైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సబ్వే సర్ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉండడం అక్కడ పనిచేస్తున్న అధికారులపై భారం పడుతుందని పంపుతున్నారు. జిల్లాలోని కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారని వారిలో జవాబుదారితనం లోపిస్తుందన్న అనుమానాలు ప్రజల వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉండే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



# కార్మికుల సొమ్ము దర్జాగా దోపిడీ!

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**



బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫర్ బోర్డు(బీఓసీడబ్ల్యూడబ్ల్యూ) యాక్ట్ 1996 ప్రకారం, ఏదైనా భవనం నిర్మాణంలో ఉంటే, ఒక శాతం సెస్‌ను వెల్ఫేర్ బోర్డుకు బదులాయించాలి. తెలంగాణలో ఏటా రూ.500 కోట్ల వరకు కార్మికుల కటుంబాలకు ఖర్చు పెట్టేందుకు ఆ ఆదాయం సమకూరుతుంటుంది. అయితే, ఇదే అదునుగా కార్మికుల సొమ్మును దర్జాగా దోచేశారు. అందుకు రక్త పరీక్షల స్కీమ్ వెనుక జరిగిన స్కామ్ ఉదాహరణ. బయటకు అన్నీ పక్కాగా కనిపించినా, అనేక లొసుగులతో కొట్లాది రూపాయలు కొల్లగొట్టారు. డిజిటల్ ఇండియా స్కీమ్‌ని వాడుకుంటూ కొత్త పంథాలో స్కామ్‌కు తెరతీశారు.నవంబర్ 14, 2022. జీవో 20ని బీఓసీడబ్ల్యూడబ్ల్యూకి హెల్త్ స్క్రీనింగ్ స్కీమ్ అంటూ తీసుకొచ్చారు. పారదర్శకంగా ఉండేందుకు సెంట్రల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎస్‌సీ(కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా పీపీపీ మోడల్‌లో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. సీజీహెచ్ఎస్ రేట్ల ప్రకారమే టెస్టులు చేయాలని రికమండేషన్ చేశారు. 22 టెస్టులకు గాను రూ.3,256 ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు. ఈ రేటుతోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యం అందిస్తాయి. అయితే, తెలంగాణలో ఎలాంటి సెంటర్స్ లేకుండానే, అనుభవం లేని కంపెనీకి కేవలం కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబెట్టడం వెనకాలే స్కామ్‌కి తెరలేపారు. పథకాలపై అవగాహన లేకుండా ఉండే కార్మికులని టార్గెట్ చేసుకుని స్కీమ్ అమల్లో స్కామ్ చేశారు.డిజిటల్ ఇండియా పథకంలో మొత్తం సీఎస్‌సీ ద్వారానే అమలు చేస్తారు. ఢిల్లీలో కంపెనీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి, ముంబైలో హెడ్ ఆఫీస్ ఉంటుంది. వీరికి మహారాష్ట్ర ప్రభుత్వంతో చేసిన అనుభవం ఉందని అంటున్నా, అక్కడ హిందూ ల్యాబ్స్ అనే సంస్థ ఇలాంటి పథకాలకు సర్వీస్‌లు అందిస్తోంది. కానీ, సీఎస్‌సీ పేరు ఉంటే ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశంతో కూడా ఈ పేరుతో తెలంగాణలో అమలు చేద్దామని అనుకున్న 3 నెలల ముందే కంపెనీ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అప్పటికి తెలంగాణలో ఒక్క ల్యాబ్ కూడా లేదు. ఈ కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత 6 నెలల్లో ల్యాబ్స్‌ని ఏర్పాటు చేసుకునేందుకు సమయం తీసుకున్నారు. దీనికి తోడు ప్రతి లేబర్‌కి కాల్ చేసి టెస్టులకు ఒత్తిడి చేశారు. ఇప్పటి వరకు 14 లక్షల కార్మికుల్లో 11 లక్షల మందికి టెస్టులు చేశారు. ఇవి నాణ్యత లేనివిగా కార్మికులు భావిస్తున్నారు. ఈసీజీ తీయకుండానే పంపిస్తున్నారని ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఇలా అనేక లోపాలతో వందల్లో ఖర్చుకు వేలల్లో తీసుకుంటూ, తక్కువ స్టాఫ్‌తో క్యాంపులు ఏర్పాటు చేసి ఫోటోలు అప్ లోడ్ చేస్తున్నారని సీపీఎం నేత శ్రీనివాస్ అరోపిస్తున్నారు. ఇన్ డైరెక్ట్‌గా ప్రైవేట్ హాస్పిటల్స్‌కి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్కీమ్‌లో ఎక్కువ మొత్తంలో మనీ మిస్ యూజ్ అవుతోందని గుర్తించింది. ఆ డబ్బుతో కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్ షిప్స్ ఇస్తూ విద్యను ప్రోత్సహిస్తోంది. ఇదే టెస్టులను ప్రైవేట్ ల్యాబ్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అయ్యే ఖర్చుతోనే బిల్స్ క్లెయిమ్ చేస్తున్నారు. అనవసరంగా టెస్టులు చేసి ప్రైవేట్ హాస్పిటల్స్‌కి పంపిస్తున్నారని అక్కడి స్కామ్‌తో తేలింది. దీంతో తెలంగాణలో కూడా కొత్త సర్కార్ ఈ పథకంపై పునరాలోచించాలనే డిమాండ్ పెరుగుతోంది.తెలంగాణ రాష్ట్రం అవిర్భవించాక పంపకాల్లో లేబర్ సెస్ మొత్తంలో రూ.1,463 కోట్లను పీవీ మురళీ సాగర్ అక్రమంగా ఏపీ ప్రభుత్వ అకౌంట్స్‌కి బదిలీ చేశారు. అక్టోబర్ 29, 2014న ఎలాంటి లెక్కలు తేలకుండానే, రేషియో ప్రకారం తెలంగాణకు రూ.609 కోట్లు రావాల్సి ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండానే చెక్కులు జారీ చేశారు. దీనిపై తెలంగాణ కమిషనర్ చిక్కడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ 560/2014 కేసు నమోదు చేసి, అకౌంట్స్‌ని ఫ్రీజ్ చేశారు. అయితే, ఈ వివాదం ముగించేందుకు ఈమధ్య కలిసిన ఇరు రాష్ట్రాల సీఎంల మీటింగ్ ఎజెండాలో చేర్చారు. కానీ, డిస్కషన్ చేయకుండానే వదిలేశారు.అభం, శుభం తెలియకుండా కాయ కష్టాన్నే నమ్ముకుని బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ పనులు చేసుకునే కార్మికుల సెస్ సొమ్ముపైనే అందరి దృష్టి ఉంటుంది. ప్రతి నిర్మాణ రంగంలో లేబర్‌కి ఒక శాతం సెస్‌ల రూపంలో కంపెనీల నుంచి చెల్లించాలి. వాటిని వారి కుటుంబాల అవసరాలకే ఖర్చు చేయాలి. కానీ, కేసీఆర్ బీసీ బంధుకి రూ.300 కోట్లు, కరోనా ఖర్చుల్లో రూ.1000 కోట్లు వాడేసుకున్నారు. ఇప్పటికీ మరో వెయ్యి కోట్లకు పైగానే ఖజానా ఉంది. కానీ, వాటిని అనవసరపు ఖర్చులకు, పనికి రాని స్కీమ్‌లకు ఖర్చు చేసేందుకు ఉన్నతాధికారులు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి కార్మికుల కుటుంబాల జీవితంలో వెలుగు నింపేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# పీవీ సునీల్‌పై కేసు

**గుంటూరు, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**



ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సహా ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌లపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరులోని నగరంపాలెం పోలీసులు వైసీపీ అధినేత జగన్, సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌పై కేసు ఫైల్ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజద్రోహం చట్టం కింద తనను అరెస్ట్ చేసి వేధించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు మరికొందరు అధికారుల పేర్లనూ ఆయన ప్రస్తావించారు. కస్టడీకి తీసుకున్న సమయంలో తనపై దాడి చేశారని.. హత్యాయత్నం చేశారని చెప్పారు. తప్పుడు నివేదికలు ఇచ్చారని అన్నారు.సునీల్ కుమార్ (%ూ%1), ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు (%ూ%2), జగన్ (%ూ%3), అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయ్‌పాల్ (%ూ%4), గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి (%ూ%5)లపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. టీడీపీ ఎమ్మెల్యే రఘురామ ఫిర్యాదు మేరకు వీరిపై హత్యాయత్నం, తప్పుడు నివేదికలు ఇవ్వడం, భయభ్రాంతులకు గురి చేయడం వంటి అంశాలకు సంబంధించి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వీటిలో బెయిలబుల్, నాన్ బెయిలబుల్ సెక్షన్లు కూడా ఉన్నాయి.అయితే, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్ స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. 'సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి.. సాక్షాత్తు సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా.' అంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.మరోవైపు, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెంలో ఆయనకు చెందిన భవనానికి అనుమతులు లేవంటూ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీనిపై వారంలోగా వివరణ ఇవ్వాలని.. లేకుంటా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భవనం అమరావతి పరిధిలో ఉన్నందున సీఆర్డీఏతో పాటు ఉద్దండరాయునిపాలెం పంచాయతీ అధికారులు సంయుక్తంగా నోటీసులిచ్చారు.

## తిరుమలలో ప్రాంక్ వీడియోలు

**శ్రీవారి భక్తులతో ఆకతాయిల పరాచకాలు**

**తిరుమల, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీవారి దర్శనం కోసం భక్తులు వేచి ఉండే నారాయణగిరి షెడ్లలో ఆకతాయిల ప్రాంక్ వీడియోలు కలకలం రేపాయి. తమిళనాడుకు చెందిన టీటీఎఫ్ వాసన్, అతని మిత్రులు ప్రాంక్ వీడియోలు చిత్రీకరించారుర. తరువాత ఆ వీడియోలను ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసారు. ఈ నేపథ్యంలో తమిళనాడులో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. చివరకు టీటీడీ విజిలెన్స్ డిపార్ట్మెంట్ విచారణకు రంగంలోకి దిగింది.

## జూనియర్ డాక్టర్ల నిరసన

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ముందు జూనియర్ డాక్టర్లు నిరసనకు దిగారు. గురువారం ఒక రోగి బంధువులు డాక్టర్ల పై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు అంటు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద "జూ"డాక్టరల్ఉ నిరసనకు దిగారు. మాకు కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు.

## రాజకీయాలకు అతీతంగా బీజేపీని ఆదరించారు

**హైదరాబాద్, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

పార్లమెంట్ .అసెంబ్లీ ఎన్నికల్లో పాతబస్తీలో రాజకీయాలకు అతీతంగా బీజేపీకి ఓటర్లు ఆదరించి మంచి జోష్ ను తీసుకువచ్చారని బీజేపీ భాగ్యనగర్ జిల్లాఅధికార ప్రతినిధి వీరేందర్ బాబు యాదవ్ అన్నారు. వినయ్ నగర్ కమ్యూనిటీ హాల్లో బిజెపి ఆధ్వర్యంలో యాకత్ పుర నియోజకవర్గ ఓటరు అభినందన సభ నిర్వహించారు. శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 36 శాతం ఓట్లు సాధించి బీజేపీ సత్తా చాటిందని చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా 88 సీట్లలో గెలిచి తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ. మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్.నియోజకవర్గ కన్వీనర్ బండ వెంకట్ రెడ్డితో కాలనీ.బస్తి సంక్షేమ సంఘాల ప్రతినిధులు. ఉద్యోగ.కార్మిక సంఘాల నేతలు. యువకులు.పార్టీ నేతలు.కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కృషి

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

గన్నవరం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఎంపీ కేసినేని చిన్ని పాల్గొన్నారు. చిన్ని మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తాను. విమానాశ్రయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇంటర్నేషనల్ కారిడార్ పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి ,ఇతర ఏయిర్పోర్ట్ అధికారులుపాల్గొన్నారు



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । జూలై । 13 । 2024



# అమరావతికి షాక్...

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

అమరావతికి షాక్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి కొత్త శోభతో వెలుగొందుతోంది. కొత్తగా ఊపిరి పోసుకుంది. ఐదేళ్ల వైసిపి పాలనలో విధ్వంసమైన అమరావతి రాజధానిని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తోంది.అమరావతిని పూర్వస్థితిలోకి తెచ్చి నిర్మాణాలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది.కొత్త ప్రాజెక్టుల కోసం ప్రయత్నిస్తోంది.అటు అమరావతిలో రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు కీలక రోడ్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని శరవేగంగా జరపాలని భావిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అమరావతికి ఎదురు దెబ్బ తగిలింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తమ యూనిట్ ను అమరావతిలో మూసివేయాలని సంచలన నిర్ణయం తీసుకుంది.2014లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ సమయంలో అమరావతిలో కీలక సంస్థలు ఏర్పాటయ్యాయి. అందులో భాగంగానే %చీనాూ×% ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ యూనిట్ ఏర్పాటయింది. అప్పట్లో అనంతపురం–అమరావతి ఎక్స్ ప్రెస్ వే, అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వంటి పలు ప్రాజెక్టులను ఇది చేపట్టింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టులన్నీ పక్కకు వెళ్లిపోయాయి. దీంతో నేషనల్ హైవే కు సంబంధించి అమరావతి యూనిటుకు ఎటువంటి పని లేకుండా పోయింది. ఇతర ప్రాంతాల పనులను ఇక్కడ సిబ్బందికి అప్పగించారు. ఇప్పుడు దీనిని ఏకంగా మూసివేశారు. విజయవాడ యూనిట్ లో విలీనం చేశారు. దీంతో అమరావతి విషయంలో చిన్నపాటి ఇబ్బంది ఎదురైంది. అయితే కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదించి తిరిగి తెరిపించేందుకు ప్రయత్నించే అవకాశాలు మాత్రం కనిపిస్తున్నాయి.ఇటీవల చంద్రబాబు ఢిల్లీలో పర్యటించారు. ప్రధాని మోదీ తో పాటు కేంద్ర మంత్రులను కలిశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి సాయం అర్థించారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణానికి అవసరమైన చర్యల గురించి వివరించే ప్రయత్నం చేశారు. దీనిపై మంత్రి నితిన్ గడ్కరి సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉంది. తద్వారా అమరావతికి సాయం చేశామన్న మంచి పేరు వస్తుందన్న భావనతో ఉంది. ఈ బడ్జెట్ లోనే ఐదు నుంచి పదివేల కోట్ల రూపాయలు కేటాయించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలను కలుపుతూ 189 కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టాలన్నది..ఔటర్ రింగ్ రోడ్డు ముఖ్య ఉద్దేశ్యం. ఆరు లైన్లుగా ఈ రహదారి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. దీనికి నేషనల్ హైవే యూనిట్ కీలకం.



ఇటువంటి సమయంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ యూనిట్ ఎత్తివేయాలన్న నిర్ణయం తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.అయితే ఈ విషయంలో చంద్రబాబు ప్రత్యేకంగా అభ్యర్థించే అవకాశాలు ఉన్నాయి. తప్పకుండా కేంద్రం పునః పరిశీలన చేస్తుందని.. అమరావతి లోనే నేషనల్ హైవే అథారిటీ యూనిట్ ను కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. విశ్లేషకులు సైతం అదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరి ఏం జరుగుతుందో చూడాలి.అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు,విభాగాలకు అమరావతిలో భూములు కేటాయించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో కేంద్ర సంస్థలు నిర్మాణాలు జరిపేందుకు ముందుకు రాలేదు. వారితో సిఆర్డిఏ అధికారులు సంప్రదిస్తున్నారు. కేంద్రం సైతం సానుకూలంగా ఉంది.ఇటువంటి సమయంలో నేషనల్ హైవే అథారిటీ వెనక్కి తగ్గితే.. ఆ విభాగానికి సైతం అమరావతిలో భూములు కేటాయించే అవకాశం ఉంది. మరి నేషనల్ హైవే అథారిటీ ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుందో చూడాలి. తిరిగి అమరావతిలో యూనిట్ కొనసాగుతుందన్న నమ్మకం అయితే అందరిలోనూ కనిపిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం, కేంద్రం స్పందించే తీరుబట్టి ఆధారపడి ఉంది.

# ఆగస్టు 15 నుంచి 3 పథకాలు అమలు

**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ , ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు సహా పలు హామీలు నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం...మరో మూడు కీలక ఎన్నికల హామీలు అమలు దిశగా అడుగులు వేస్తోంది. పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హెల్త్ ఇన్సరెన్స్ పథకాలు అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అదే రోజు నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారుతెలుగుదేశం( ప్రభుత్వం హయాంలో అత్యంత ఆదరణ పొందిన అన్నక్యాంటీన్లు జగన్ మూతవేశారు. ఐదురూపాయలకే పేదల ఆకలి తీర్చే ఈ క్యాంటీన్లను మళ్లీ పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే కర్ణాటక, తెలంగాణ(లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణసౌకర్యాన్ని సైతం మహిళలకు కల్పిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. శిథిలావస్థకు చేరిన క్యాంటీన్ భవనాలను తిరిగి పునరుద్ధరిస్తున్నారు. ఇప్పటికే 183 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చేందుకు స్థానిక పురపాలకశాఖకు అప్పగించారు. దాదాపు 20 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. మరోవైపు అన్నక్యాంటీన్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్‌నెట్ పరికరాల కొనుగోలు కోసం మరో 7 కోట్ల రూపాయలు అందజేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్మాణ దశలో ఆగిపోయిన మరో 20 అన్నక్యాంటీన్ భవనాలు నిర్మాణాలు పూర్తి చేసేందుకు 65 కోట్ల రూపాయలు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుందిఈసారి అన్నక్యాంటీన్ల నిర్వహణలో ప్రజలను సైతం భాగస్వామ్యం చేయనున్నారు. గతంలో ప్రభుత్వం ఐదురూపాయలకే టిఫిన్, భోజనం అందించగా...ఈసారి ప్రజలను సైతం ఇందులో మమేకం చేయనున్నారు. వాస్తవానికి ఇప్పటికే చాలచోట్ల అన్నక్యాంటీన్లను తెలుగుదేశం ఆధ్వర్యంలో ప్రారంభించి నిరంతరం భోజనం అందిస్తున్నారు. దాతల సహకారంతో ఈ క్యాంటీన్లు సొంతంగా నడుపుతున్నారు. పెళ్లిరోజులు, పుట్టినరోజులు లేదా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎవరైనా ఆరోజు ఆహారం అందించేందుకు సాయం చేస్తే వారి పేరిట భోజనాలు పెడుతున్నారు. ఇక మీదట కూడా దీన్ని కొనసాగించనున్నారు. ఎవరైనా ముందుకు వచ్చి వారు సూచించిన వారి పేరిట భోజనం పెట్టాలని కోరితే....అందుకు తగ్గ రుసుము తీసుకుని ఆ రోజు వారి పేరిట భోజనం అందించనున్నారు. అదేరోజు క్యాంటీన్ ఆవరణలో దాతల పేర్లు ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతమందికి భోజనం పెడితే ఎంత ఖర్చు అవుతుందనే వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. అలాగే విరాళాలు సైతం సేకరించే పనిలో ఉన్నారు. అన్నక్యాంటీన్ పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి దీనిద్వారా నిధులు సమీకరించనున్నారు. ఇటు దాతల సహకారం, అటు ప్రభుత్వ నిధులతో అన్న క్యాంటీన్లు గతం కన్నా మిన్నగా నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది.కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలకహామీ మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం. దీన్ని సైతం ఆగస్టు 15న ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీకి వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయనుంది.ఆధార్ కార్డు ఆధారంగా రాష్ట్రంలో ఉన్న మహిళల అందరికీ ఈ అవకాశం కల్పించేందుకు చకచకా ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక(, తెలంగాణలో ఈ పథకం పనితీరును పరిశీలించిన అధికారులు అక్కడి ఇబ్బందులు, సాంకేతిక అంశాలు, నిర్వహణ భారంత తదితర అంశాలపై ఓ అవగాహనకు వచ్చారు. అక్కడి కన్నా మెరుగ్గా ఇక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన మరో కీలక హామీని సైతం అమలు చేసేందుకు ఏపీ సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రతి కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమాకల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కేంద్రం ఇప్పటికే ఆయూష్మాన్ భారత్ పేరిట 5 లక్షల ఇన్సరెన్స్ అందిస్తుండగా...దీన్ని పది లక్షలకు పెంచనుంది. దీనికి అదనంగా 15 లక్షలు కలిపి ప్రజలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 15 లక్షలకు అవసరమైన రాష్ట్రవాటాను ప్రభుత్వం అందించనుంది.

# కేసులు... ఫిరాయింపులు

విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :

ఏపీలో అధికారం చేతులు మారాక%ౌ% కొందరు వైసీపీ నేతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఐదేళ్లు అధికారంలో ఉండగా, చక్రం తిప్పిన నేతలు%ౌ% నోటికి పని చెప్పిన నాయకులు%ౌ%. ఇప్పుడు గుట్టుగా కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఆచూకీ కూడా తెలియకుండా పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అలాంటి వారిలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కొడాలి నాని. పౌరసరఫరాల శాఖ మాజీ మంత్రి కొడాలి నాని గత ఐదేళ్లలో ఎలాంటి సౌండ్ చేసే వారో అందరికీ తెలిసే ఉంటుంది. ఏది మంచో%ౌ% ఏదో చెడో కూడా ఆలోచించకుండా ప్రత్యర్థులపై మాటలతో విరుచుకుపడి టీడీపీకి టార్గెట్ అయ్యారు కొడాలి నాని.అసెంబ్లీ, కేబినెట్ భేటీ, పబ్లిక్ మీటింగ్ ఇలా ఏదైనా సరే%ౌ% వెనకా ముందు ఆలోచించకుండా%ౌ% సీఎం చంద్రబాబుపై ఏకవచనంతో విరుచుకుపడిన కొడాలి నాని%ౌ% ఇప్పుడు కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒకవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ ఉమ్మడిగా టార్గెట్ చేయడంతో కొడాలి పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా తయారైంది. దాదాపు 20 ఏళ్లుగా గుడివాడలో నిర్మించుకున్న సామ్రాజ్యం%ౌ% ఒక్క గాలివానకు కూలిపోయినట్లు%ౌ% గత ఎన్నికల్లో కూటమి సునామీతో కొడాలి కోట గల్లంతైంది. దీంతో కష్టాలన్నీ కూడబలుక్కుని కొడాలిని చుట్టుముడుతున్నాయి.తొలుత వలంటీర్లు, ఆ తర్వాత బెవరేజస్ గొడౌన్ గొడవలో ఓ లీజుదారు మాజీ మంత్రి కొడాలిపై కేసులు పెట్టారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ తెచ్చుకున్న కొడాలిని.. ఇంకోవైపు నుంచి బియ్యం స్కాం కమ్మేస్తోందంటున్నారు. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో బియ్యం స్కాంపై తనిఖీలు చేస్తున్న అధికారులు ఉచ్చు బిగిస్తుంటే%ౌ% ఆ ఉచ్చులో కొడాలి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇలా కేసులతో కుమ్మేయాలని ప్రభుత్వం చూస్తుంటే%ౌ% స్థానిక ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తుండటం%ౌ% మాజీ మంత్రికి షాకిస్తోందంటున్నారు.ఇరవయ్యేళ్లుగా గుడివాడను అడ్డాగా చేసుకున్న కొడాలి%ౌ% ఈ ఎన్నికల్లో దాదాపు 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక వైసీపీ ప్రభుత్వం కూడా ఓడిపోవడంతో ఒంటరి అయ్యారు మాజీ మంత్రి కొడాలి నాని. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే%ౌ% ప్రతీకారంతో రగిలిపోయిన టీడీపీ కేడర్%ౌ% మాజీ మంత్రి ఇంటిపై దాడికి వెళ్లినా ఎలాంటి చప్పుడు చేయలేదు కొడాలి నాని. అంతేకాదు తన సహజ సిద్ధశైలికి భిన్నంగా నడవడం మొదలుపెట్టారు. ఎన్నికల ఫలితాలు విడుదలై నెలరోజులు అవుతున్నా%ౌ% ఒకటి రెండు సార్లు మాత్రమే బయటకి వచ్చిన కొడాలి నాని%ౌ% ఆ తర్వాత ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. పార్టీ కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు. ఇదే సమయంలో కొడాలి అనుచరులు ఆక్రమణల్లో ఉన్న భూములు, సినిమా థియేటర్‌ను స్థానికులు తిరిగి ఆక్రమించుకోవడం గుడివాడ రాజకీయంలో కీలక పరిణామంగా మారింది.మొత్తానికి నలువైపుల నుంచి మాజీ మంత్రి కొడాలిని ఇరుకున పెట్టడమే టార్గెట్‌గా ప్రభుత్వం పావులు కదుపుతోంది. దీనికి స్థానిక ప్రజలు సహకరిస్తుండటం.. మాజీ మంత్రిని ఊపిరి ఆడకుండా చేస్తోంది. ప్రస్తుతానికి రెండు కేసుల్లో ముందస్తు బెయిల్ పొందిన కొడాలికి కొంత ఉపశమనం లభించినా, మున్ముందు ప్రభుత్వం తీసుకోబోయే చర్యలే టెన్షన్ పెడుతున్నాయంటున్నారు. ముఖ్యంగా కాకినాడ కేంద్రంగా కూపీలాగుతున్న బియ్యం స్కాంలో కొడాలి పాత్ర ఏంటనేది ప్రభుత్వం ఆరా తీస్తోందంటున్నారు. ఏదైనా సరే కొడాలి డేంజర్ జోన్‌లో చిక్కుకున్నారని.. ఆయన బయట పడటం ఎలా అన్నదే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

# ఆదుకున్న గోదావరి...

విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :

ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు నీటిని మంత్రులు విడుదల చేశారు. డెల్టా సాగు, తాగు అవసరాల కోసం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీటిని విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు నిర్వహించారు.డెల్టా రెగ్యులేటర్ నుంచి గేట్లు తెరిచి 500 క్యూసెక్కులను విడుదల మంత్రి నిమ్మల విడుదల చేశారు. వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. – జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను 20 ఏళ్లు వెనక్కి లాగారని ఆరోపించారు. పట్టిసీమ వట్టిసీమన్న జగన్.. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్య మిచ్చారని, ఒకేరోజు నాలుగు ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. బ్యారేజ్ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటి విడుదల చేస్తున్నామని ప్రకటిచారు.వైసీపీ హయంలో అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు.సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలు, రాష్ట్రం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఉన్న ఆయకట్టును కాపాడుకుంటూ కొత్త ఆయకట్టు అభివృద్ధికి కృషిచేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని, రైతులను అభివృద్ధి పథంలో నడిపించొచ్చన్నారు.ముఖ్యమంత్రి ఎంతో ముందుచూపుతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని.. దీంతో గోదావరి జలాలు, కృష్ణకు చేరి దాదాపు 13 లక్షల ఎకరాలకు సాగునీరు, 30–40 లక్షల మందికి తాగునీరు అందించేందుకు వీలవుతోందన్నారు.నిర్లక్ష్యానికి గురైన పట్టిసీమతో పాటు తాడిపూడి, పురోషోత్తపట్నం, పుష్కరల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టిసీమ నుంచి 6,500 క్యూసెక్కుల వరకు నీరు విడుదలవుతోందని.. మరో 500–600 క్యూసెక్కుల తాడిపూడి నీరు కూడా దీనికి తోడవుతోందని వివరించారు. ఈ రోజు కాలువలకు నీరు విడుదల చేయడం చాలా ఆనందంగా ఉందని.. ఈ నీటిని తొలి ప్రాధాన్యంగా తాగునీటికి తర్వాత ఖరీఫ్ నారుమళ్లకు ఉపయోగించుకోవాలని సూచించారు.తూర్పు డెల్టాలో ఎన్‌టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో 7,38,000 ఎకరాలకు సాగునీరుతో పాటు 11 నియోజకవర్గాల పరిధిలో చెరువులను నింపి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీలవుతుందన్నారు. డెల్టా కాలువలు, డ్రెయిన్లలో పూడిక, గుర్రపు డెక్క, తూటికాడ వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని.. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క, తూడు తీసే పనులకు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.గత ప్రభుత్వంలో నిర్వహణ లేక సాగునీటి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని.. చిన్నపాటి వర్షాలకు పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చిందన్నారు. వ్యవసాయ రంగానికి సాగునీటి కాలువలతో పాటు డ్రెయిన్లు చాలా ముఖ్యమని.. వీటిలో పూడిక తీయకపోవడం వల్ల కృష్ణా డెల్టా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు.పెడన, అవనిగడ్డ, బందరు ప్రాంతాల రైతులు ఇబ్బందిపడ్డారన్నారు. మెట్టప్రాంతాలైన నూజివీడు, మైలవరం, తిరువూరు ప్రాంతాలకు ప్రాణాధారమైన చింతలపూడి ఎత్తిపోతలకు గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో రూ. 4 వేల కోట్లు ఖర్చు చేస్తే.. గత ప్రభుత్వం రూ. 50 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. దాదాపు 2,80,000 ఎకరాలకు సాగునీరు అందించగలిగే సామర్థ్యమున్న చింతలపూడిని నిర్లక్ష్యం చేయడం వల్ల పంట భూములు బీళ్లుగా మారే పరిస్థితి వచ్చిందన్నారు.ఇంతలా నిర్లక్ష్యానికి గురైన సాగునీటి రంగం అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారు కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కాలువలకు నీరు విడుదల చేసే ముందు నిర్వహణ పనులు పూర్తిచేసేందుకు కృషిచేయడం జరుగుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

# హస్తమా...కమలమా...

## - వైసీపీ దారెటు...

**కడప, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీకి దారుణ పరాజయం ఎదురైంది. ఓటమిని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అధినేత జగన్ వరుస సమీక్షలు నిర్వహించి నాయకులతో మాట్లాడుతున్నారు. నియోజకవర్గాల వారీగా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. లోపం ఎక్కడ జరిగిందో ఆరా తీస్తున్నారు. 2029 నాటికి పార్టీని పూర్వ వైభవం దిశగా తీసుకెళ్తానని చెబుతున్నారు. పార్టీలో ప్రక్షాళన సైతం ప్రారంభించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఒకరిద్దరిని సస్పెండ్ కూడా చేశారు. నియోజకవర్గాల ఇన్చార్జిలను కూడా మార్చుతున్నారు. అయితే అంతవరకు ఓకే కానీ.. పార్టీలో సీనియర్లు మాత్రం మౌనం వీడడం లేదు. కొందరైతే పార్టీ కార్యక్రమాల విషయంలో అంటీ ముట్టనట్టుగా ఉన్నారు. ముఖ్యంగా జగన్ క్యాబినెట్లో మంత్రి పదవులు అనుభవించిన వారు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం ఆందోళన కలిగిస్తోంది. చాలామందికి వైసిపి పూర్వవైభవం వస్తుందని నమ్మకం లేదు. ఆ దిశగా జగన్ తీసుకెళ్లలేరనేది ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. అందుకే ప్రత్యామ్నాయాలు చూసుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిజెపిలోకి వెళ్తే సేఫ్ జోన్ లో ఉంటామని భావిస్తున్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటోంది. ఆ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి ఎన్డీఏకు గట్టిగానే ఫైట్ ఇచ్చింది. బిజెపి బలం సైతం తగ్గింది. ఇటువంటి తరుణంలో కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటే ఆ ప్రభావం ఏపీ పై తప్పకుండా పడుతుంది. ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. బిజెపికి అక్కడ జనం తిరస్కరించారు. తెలంగాణలో సైతం మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా అధికారంలోకి రాగలిగింది. ఆ రెండు రాష్ట్రాలతో ఏపీకి ప్రత్యేక అనుబంధం ఉంది. ఇప్పటికీ వైసీపీ నేతలకు హైదరాబాదులో ఆస్తులు ఉన్నాయి. రాయలసీమ నేతలకు బెంగళూరులో వ్యాపారాలు నడుస్తున్నాయి. సహజంగానే వారు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతారు. మెజారిటీ వైసీపీ నేతల పూర్వాశ్రమం కాంగ్రెస్ పార్టీ. వైసిపి బలహీనమైంది. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. అందుకే ఎక్కువమంది వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఒకవేళ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం.. వైసిపి సీనియర్లు కాంగ్రెస్ లోకి వెళ్లడం ఖాయంగా తేలుతోంది.బిజెపిలోకి తాజా మాజీ మంత్రులు చాలామంది వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నది ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నేతృత్వంలోనే నలుగురు వైసీపీ ఎంపీలు బిజెపిలో చేరతారని టాక్ నడుస్తోంది. మరి ముఖ్యంగా కడప ఎంపీ అవినాష్ రెడ్డి ని సీఎం జగన్ బిజెపిలోకి పంపిస్తున్నారు అన్నది ఒక వార్త వైరల్ అంశంగా మారింది. మిథున్ రెడ్డి విషయంలో ఇదే తరహా ప్రచారం జరగగా.. ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. వైసీపీలోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. మరోవైపు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నేతృత్వంలో కొందరు వైసీపీ రాజ్యసభ సభ్యులు బిజెపిలోకి వెళ్తారని కూడా టాక్ నడిచింది. జగన్ పై ఉన్న కేసుల దృష్ట్యా.. గత ఎన్నికల్లో ఓడిపోయిన టిడిపి అనుసరించిన వ్యూహాన్ని జగన్ కొనసాగిస్తారని కూడా ఊహాగానాలు వచ్చాయి. నాడు తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన వెంటనే నలుగురు రాజ్యసభ సభ్యులు బిజెపిలో చేరారు. ఇలా చేరిన వారంతా చంద్రబాబుకు అత్యంత విధేయులే. ఇప్పుడు కూడా జగన్ తన విధేయులను బిజెపిలోకి పంపించి%ౌ% కేసుల ప్రమాదం నుంచి తప్పించే ప్రయత్నం చేస్తారని టాక్ నడుస్తోంది. తాజాగా తాజా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బిజెపిలోకి వెళ్తారని



ప్రచారం నడుస్తోంది. ఆర్థిక శాఖ పై శ్వేత పత్రం విడుదల చేసేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఈ తరుణంలో ఆ శాఖలో చాలా రకాల అవకతవకలు వెలుగు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా అప్పులు, పరిమితికి మించి రుణాలు తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకే భారీ లోపాలు వెలుగు చూసినట్లు తెలుస్తోంది. ఆర్థిక శాఖ నిర్వర్తించిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు సమాచారం. అందుకే సేఫ్ జోన్ గా ఉండాలంటే బిజెపి శ్రేయస్కరమని బుగ్గన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఫుల్ క్లారిటీ రావాల్సి ఉంది.పరాజయం తర్వాత చాలామంది సీనియర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకరిద్దరు తప్ప అంతా సైలెంట్ అయ్యారు. అటువంటి వారికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ టచ్ లోకి వచ్చినట్లు ప్రచారం జరిగింది. స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. గతం మాదిరిగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన నాయకులు.. తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీని వీడారు. వైసీపీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛను మాత్రం వారు మర్చిపోలేదు.అందుకే కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే ఆ పార్టీలో చేరడం ఉత్తమమని చాలామంది నాయకులు ఒక భావనతో ఉండేవారు. అయితే ఇప్పుడు వైసిపి ఓడిపోవడం, కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడంతో ఇటువంటి నేతలు పునరాలోచనలో పడ్డారు. ఏకంగా అగ్రనేత రాహుల్ ఆహ్వానించడంతో కొందరు సీనియర్లు సమయం చూసి కాంగ్రెస్ పార్టీలోకి వస్తామని చెప్పినట్లు సమాచారం. వచ్చే కాలంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వాటిలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటితే మాత్రం ఆ ప్రభావం ఏపీ పై పడనుంది. ముఖ్యంగా వైసీపీలో ఉన్న పూర్వ కాంగ్రెస్ నేతలంతా యూటర్న్ తీసుకునే అవకాశాలు ఉన్నాయి.బిజెపిలో చేరేందుకు చాలా మంది వైసీపీ నేతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఈ జాబితాలో పలువురు తాజా మాజీలు కూడా ఉన్నారు. కూటమి ప్రభుత్వంతో తమకు ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్న నేతలంతా బిజెపి అగ్ర నాయకత్వానికి టచ్ లోకి వస్తున్నారు. బిజెపిలోకి వచ్చేస్తామంటూ వర్తమానం పంపిస్తున్నారు. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామి కావడంతో.. టిడిపి నుంచి అభ్యంతరాలు వస్తాయని తెలిసి అగ్రనాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదు. బిజెపిలో అసమ్మతి వర్గం.. చాలామంది వైసిపి నేతలను చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. రాష్ట్ర నాయకత్వం మాత్రం అడ్డు చెప్పుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో బిజెపికి ప్రాతినిధ్యం పెరిగింది. పార్టీ అభివృద్ధికి కృషి జరుగుతోంది.అందులో భాగంగా వైసీపీ శ్రేణులను ఆహ్వానించినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే వైసిపి పాలనలో దూకుడుగా వ్యవహరించిన నేతల విషయంలో మాత్రం బిజెపి హై కమాండ్ ఒకటికి రెండుసార్లు ఆలోచన చేస్తోంది. బిజెపి భావజాలాల పట్ల ఆకర్షితులు అయినవారు కంటే.. కూటమి ప్రభుత్వం ఇబ్బందుల నుంచి తప్పించుకునేందుకు చాలామంది బిజెపి బాట పట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారిని మాత్రం చేర్చుకోమని బిజెపి అగ్ర నాయకత్వం తేల్చి చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం కేసుల నుంచి తప్పించుకోవాలంటే బిజెపి, భవిష్యత్తు రాజకీయాలు చేయాలంటే కాంగ్రెస్.. ఈ రెండు ఆప్షన్లే వైసిపి నేతల ముందు ఉన్నాయి. మరి మున్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

# ఇసుక మాఫియాకు చెక్



**విజయవాడ, జూలై 12 (పీపుల్స్ మోటివేషన్) :**

ఇసుక మాఫియాకు చెక్ పడింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చీ రాగానే ఇసుక మాఫియాకు కళ్లెం వేసేలా ఇసుక విధానాన్ని తీసుకొచ్చారు. ప్రజల కళ్లలో దుమ్ము కొట్టి, ఇసుకను పొలిమేర దాటించిన ఇసుకాసురుల భరతం పట్టే బ్రహ్మాస్త్రంగా కొత్త చట్టాన్ని రూపొందించారు. చంద్రబాబు 2014–2019 పాలనలో ఉచిత ఇసుక విధానం ద్వారా ఇసుక మాఫియా కోట్లు కొల్లగొట్టిందని జగన్ ప్రభుత్వం ఆరోపిస్తూ అప్పట్లో నూతన విధానం తీసుకొచ్చింది. నూతన ఇసుక పాలసీపై 2019 సెప్టెంబర్ 4న జగన్ ప్రభుత్వం జీవో 70, 70 జారీ చేసింది. దాని ప్రకారం టెండర్లు నిర్వహించి ఇసుక విక్రయాలకు ఒక విధానాన్ని తీసుకొచ్చారు. ఆ తర్వాత ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానాల్లో ఇసుక విక్రయాలు జరిపారు. అయినా జరగాల్సిన తంతు జరిగిపోయింది.ఇక చంద్రబాబు మొదటి తీసుకొచ్చిన ఉచిత విధానం కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంది. మొదటి ఉచిత ఇసుక విధానం అమల్లో అక్రమ ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ తీవ్రంగా స్పందించింది. ఏకంగా 100 కోట్ల రూపాయల జరిమానా విధించింది. ఈ తీర్పునకు సంబంధించి వచ్చిన ఆరోపణలు కూడా సీఎంగా చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ప్రాంతంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాలపైనే కావడం గమనార్హం.ఇప్పుడు చంద్రబాబు రెండోసారి ఉచిత ఇసుక విధానాన్ని తిరిగి తీసుకొచ్చారు. కొత్త ప్రభుత్వంలో ఉచితంగానే ఇసుకను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్లకు ఇచ్చిన అంతర్గత ఉత్తర్వుల మేరకు తాత్కాలికంగా ఇసుక సరఫరా చేసేందుకు వీలుగా ఉత్తర్వులు ఇచ్చారు. కొత్త విధానం వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయి. అలాగే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇసుక పాలసీలను రద్దు చేసింది. ఏపీలో ఇసుక అమ్మకాల కోసం ఇచ్చిన ఉత్తర్వుల్లో తమ లక్ష్యాలను ప్రభుత్వం వివరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇసుక అమ్మకాల కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ గా కమిటీలు ఏర్పాటు చేస్తారు. ఎస్పీ, జేసీ వంటి అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ర్యాంపుల్లో తవ్వకాలు, లోడింగ్, అన్ లోడింగ్, పాలనా ఖర్చులు, పన్నుల ఆధారంగా జిల్లా కమిటీలు ఇసుక రేట్లను నిర్ణయిస్తాయి. ఇసుక కొనుగోలుదారులు యూపీఐ పేమెంట్స్ ద్వారానే చెల్లింపులు చేయాలి.ప్రతీ వినియోగదారులు రోజుకు గరిష్టంగా 20 టన్నుల ఇసుక మాత్రమే కొనుగోలు చేయాలి. పరిమితికి మించి స్టాక్ పెట్టడం, ప్రభుత్వం నుంచి తీసుకున్న ఇసుక తిరిగి అమ్మడం, ఇతర రాష్ట్రాలకు తరలింపు నిషేధం. అయితే రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారులకు ఇసుకను ఉచితంగా ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఇసుక సరఫరాపై మార్గదర్శకాలు విడుదల చేసింది. అయితే గత అనుభవాల దృష్ట్యా ఈసారి చంద్రబాబు ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని రెండోసారి ఏ విధంగా అమలు చేస్తుందో చూడాలి.

- ఇసుక అమ్మకాల కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్ గా కమిటీల ఏర్పాటు
- కమిటీల్లో సభ్యులుగా ఎస్పీ, జేసీ వంటి అధికారులు
- ఇసుక అక్రమాలపై నిఘా కోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ లు ఏర్పాటు
- ట్రాక్టర్ తో అక్రమ రవాణ చేస్తూ పట్టుబడితే రూ.10వేలు జరిమానా
- 10 టైర్ల లారీతో మొదటిసారి పట్టుబడితే 25వేల జరిమానా
- రెండోసారి పట్టుబడితే రూ.50వేల వరకు జరిమానా
- రెండోసారి ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చిన టీడీపీ ప్రభుత్వం
- సరసమైన ధరలకు ఇసుకను వినియోగదారులకు అందుబాటులో ఉంచడం
- ఇసుక లావాదేవీల్లో పారదర్శకత తీసుకురావడం
- అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణను అరికట్టడం

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation




# 15 నుంచి సర్దార్-2 షూటింగ్ స్టార్ట్

కథను నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ నటుడు కార్తీ . ఈ స్టార్ హీరో కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలతోపాటు క్యూరియాసిటీ పీక్ స్టేజ్‌లో ఉంటుందని ప్రత్యేకించి చెప్పవవసరం లేదు. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తి టైటిల్ రోల్‌లో నటించిన సర్దార్ బాక్సాఫీస్ ను షేక్ చేసిందని తెలిసిందే. ఇప్పుడిక సీక్వెల్ సర్దార్ 2 కూడా వచ్చేస్తుంది. మిషన్ కంబోడియా నేపథ్యంలో సాగే సర్దార్ 2 ఎప్పుడెప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం క్రేజీ వార్త రానే వచ్చింది. సర్దార్ 2 పూజా కార్యక్రమం ఇటీవలే చెన్నైలో ప్రారంభమైంది. జులై 15 నుంచి సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ పూజా సెర్మనీ స్టిల్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చెన్నైలో వేసిన భారీ సెట్‌లో సర్దార్ 2 షూటింగ్ కొనసాగనుంది. సీక్వెల్‌ను కథానుగుణంగా కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో చిత్రీకరించనున్నారట మేకర్స్. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో కనిపించబోతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మూవీకి యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్.


# ఆకాశం నీ హద్దురా..హిందీ వర్షన్




## గ్రాండ్‌గా విడుదలైన సర్ఫిరా

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం సర్ఫిరా. సుధా కొంగర –సూర్య కాంబోలో వచ్చిన సూరారై పోట్రు (ఆకాశం నీ హద్దురా)కు హిందీ రీమేక్‌గా తెరకెక్కింది. సూర్య కీలక పాత్రలో నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. ఈ సందర్భంగా సూర్య తన సంతోషాన్ని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకున్నాడు. సర్ఫిరా మనందరికీ ఎప్పటికీ ముఖ్యమైన సినిమాగా ఉంటుంది. అక్షయ్‌కుమార్ సార్ మీ 150వ సినిమాగా సర్ఫిరాను ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు. మీరు సినిమాలో జీవించేలా చేశారు. సుధాకొంగర మీరు చాలా ఏండ్లుగా కలలు కన్న మా సినిమా ఇప్పుడు థియేటర్లలో ఉండటం ఆనందంగా ఉంది. ఇక రాణిగా రాధికామదన్ అద్భుతంగా కనిపించారు. మా సర్ఫిరా నటీనటులు, టీం మెంబర్స్‌కు శుభాకాంక్షలు.. అంటూ ట్వీట్ చేశాడు సూర్య. కెప్టెన్ గోపీనాథ్ సేవలను గుర్తు చేసుకుంటూ.. పరేశ్ రావల్, జీవీ ప్రకాశ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు సూర్య. మరి సర్ఫిరా కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయనేది చూడాలి. ఇప్పటికే లాంఛ్ చేసిన సర్ఫిరా ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని అబండెన్షియా ఎంటర్‌టైన్‌మెంట్, సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్ సంయుక్తంగా తెరకెక్కించాయి. తనిష్క్ బాగ్చీ, జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు.




# తనకు తానే సాటి అనిపించుకున్న కమల్

## అవినీతి పోరాటంతో మరోమారు మెస్మరైజ్

ననటనలో ఏ మాత్రం తనకు సాటిలేదని కమలహాస్ మరోమారు నిరూపించాడు. శంకర్ మార్క్ సినిమాతో చాలా ఏళ్ల తరవాత మరోసారి అవినీతిపై పోరాటంచేశారు. ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ప్రయోగాలు చేసే విషయంలో ఎంతటి రిస్క్ అయినా చేసే యాక్టర్లలో కమల్ హాసన్ ముందుంటాడు. అవినీతి, లంచం లాంటి అంశాలను కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో భారతీయుడు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై చూపించి.. అప్పట్లోనే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు దర్శకుడు శంకర్. మళ్లీ 28 ఏండ్ల తర్వాత అదే కథాంశంతో తెరకెక్కించిన సీక్వెల్ ఇండియన్ 2 తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో భారతీయుడు 2గా విడుదలైంది. అవినీతి అంశాల చుట్టూ తిరిగే సన్నివేశాలతో శంకర్ స్టైల్‌లో మొదలవుతుంది ఇండియన్ 2. మెల్లగా సిద్దార్థ్ సింపుల్ ఇంట్రడక్షన్‌తో సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇస్తాడు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకీ ఎలా పెరిగిపోతుందో తెలియజేసేలాసిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తుంటారు. అటు నుంచి రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం ఉంటుంది. కట్ చేస్తే.. కథ తైవాన్‌కు మారిపోతుంది. ఇక మొదటి సాంగ్ టైం.. క్యాలెండర్ సాంగ్‌తో బాలీవుడ్ యాక్టర్ గుల్షన్ గ్రోవర్ స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. అసలు ఇండియన్ 2ఎంట్రీ ఎప్పుడెప్పుడు ఉంటుందా..? అని ఎదురుచూస్తున్న ప్రేక్షకుల కోసం ఉలగనాయగన్ వస్తాడు. సేనాపతిగా ఎంట్రీ ఇచ్చిన కమల్ హాసన్ మార్షల్ ఆర్ట్స్‌లో స్కిల్స్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేసే సన్నివేశాలు ఉంటాయి. ఇక అవినీతి రాజ్యమేలుతున్న భారతదేశంలోకి సేనాపతి ప్రవేశం అనివార్యమైన సందర్భంలో ఇండియాలో ల్యాండింగ్ అవుతాడు సేనాపతి. ఇప్పుడు సేనాపతిగా టైటిల్ రోల్‌ను ఎలివేట్ చేసేలా తాత వస్తడే సాంగ్ ఉంటుంది. శంకర్ మార్క్ విజువల్స్‌తో గ్రాండ్‌గా సాగే ఈ పాట సినిమాకు హైలెట్‌గా చెప్పొచ్చు. అనంతరం సిద్దార్థ్ అండ్ గ్యాంగ్‌పై వచ్చే కొన్ని సన్నివేశాలుంటాయి. ఇక బాబీ సింహా చుట్టూ తిరిగి ఇన్వెస్టిగేటివ్ సన్నివేశాలతో సెకండాఫ్ షురూ అవుతుండగా.. మరోవైపు రకుల్ ప్రీత్ సింగ్ ఫ్యామిలీ సీన్లు వస్తాయి. అప్పటిదాకా ఒక మాదిరిగా సాగిన కథ కొంచెం సీరియస్ మూడ్‌లో వచ్చేస్తుంది. కొన్ని భావోద్వేగ సన్నివేశాల తర్వాత కీలక మలుపు ఎంటో తెలుస్తోంది. కమల్ హాసన్ చేజింగ్ సీక్వెన్స్, ముష్కరమూకలతో ఫైట్ సీక్వెన్స్ వన్ మ్యాన్ షోలా సాగుతుంది. చిన్నపాటి ట్విస్ట్ ఇస్తూ ఊహించని విధంగా సినిమాకు శుభం కార్డు పడుతుంది. కమల్ హాసన్, సిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సన్నివేశాలతో ఒకే అన్నట్టుగా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు బాగానే వర్కవుట్ అయినా.. మరికొన్ని సీన్లు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ఫెయిలయ్యాయనే భావన ప్రేక్షకుల్లో కలుగుతుంది. విజువల్స్ క్లీన్‌గా ఉన్నప్పటికీ.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇంకా గట్టిగా ఇచ్చి ఉంటే బాగుంటుందని మూవీ వలర్స్ అభిప్రాయపడుతున్నారు. కమల్ హాసన్ స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ ఆర్మీ షోలా సెకండాఫ్ సాగుతుంది. ఎప్పటిలాగే మరో బలమైన సామాజిక సందేశాన్ని అందించే ప్రయత్నం చేశాడు శంకర్. కానీ ఈసారి మాత్రం ఎగ్జిక్యూషన్‌లో కొంత వెనకబడ్డాడనే టాక్ వస్తోంది. చివరి 30 నిమిషాల్లో వచ్చే సన్నివేశాలు మాత్రం కళ్లార్పకుండా చూసేలా గూస్‌బంప్స్ తెప్పించే సన్నివేశాలతో సాగుతుంది. శంకర్‌కు పర్‌ఫెక్ట్ కమ్ బ్యాక్ ఇది అని అంటున్నారు నెటిజన్లు.

# మూడో వారంలోకి ఎంట్రీ ఇచ్చిన కల్కి

## వచ్చే నెలలోనే ఓటిటిలోకి అంటూ వార్తలు

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. సినిమా రిలీజై రెండు వారాలు పూర్తిచేసుకొని మూడో వారంలోకి అడుగుపెట్టింది. ముఖ్యంగా హాలీవుడ్ స్థాయిలో ఉన్న ఈ చిత్రంలోని ప్రతి సన్నివేశాన్ని చూసి ప్రేక్షకులు మైమరిచిపోతున్నారు. ఈ సినిమాలో ప్రత్యేకంగా ఉన్న బుజ్జి కారు చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకు ఆకట్టుకుంటుంది. ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుంది. సినిమా కలెక్షన్ల పరంగా దూసుకుపోతుంది. ఈ చిత్రం విడుదలై మూడు వారాలు పూర్తి చేసుకుంది. అయితే ఇప్పుడు 'కల్కి 2898 ఏడీ' చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేయాలనుకుంటున్నారని తెలిసింది. ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని చాలా మంది ప్రభాస్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదు. ఓటీటీలో మొదటగా ఈ సినిమాను హిందీ భాషలో విడుదల చేసి.. ఆ తరువాత తెలుగుతో పాటు ఇతర భాషల్లో అమెజాన్ ప్రైమ్ ద్వారా ఆగస్టు 15న రిలీజ్ అవుతున్నట్లు సమాచారం.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com